


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


**తిలక్ సెంచరీతో కుదేలైన గుజరాత్**




సంపుటి : 14 | సంచిక : 113 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 22-04-2026 | పేజీలు :12 | వెల :03/-


## మృతుడితో 'ములాకాత్' -వారసుడిపై 'ప్రతాపం'



ఓర్వకల్లు రెవెన్యూ మాఫియా బరితెగింపు.. న్యాయం అడిగితే తప్పుడు కేసులు! -చనిపోయిన మద్దయ్య వచ్చి సాక్ష్యం చెప్పాడట! । అక్రమాలను ప్రశ్నించిన కుమారుడు మల్లికార్జునపై బెదిరింపులు। 'కేసు వదిలేయ్.. లేదంటే నీకే నష్టం' అంటూ అధికారుల వార్నింగ్ అవినీతి తిమింగలాలు అడ్డంకులు లేని వేట సాగిస్తున్నాయి. భూదాహంతో రగిలిపోతున్న కొందరు రెవెన్యూ అధికారులు చట్టాన్ని చుట్టచుట్టేస్తున్నారు. మూడేళ్ల క్రితమే మట్టిలో కలిసిపోయిన వ్యక్తిని రికార్డుల్లో బతికించి, అతనితో సంతకాలు చేయించుకున్న 'మాయాజాలం' ఓర్వకల్లు మండలంలో వెలుగుచూసింది. తండ్రికి జరిగిన అన్యాయాన్ని ప్రశ్నిస్తూ, తన భూమిని కాపాడుకోవాలని పోరాడుతున్న కుమారుడు మల్లికార్జునను అధికారులు మానసికంగా కుంగదీస్తున్నారు. న్యాయం చేయాల్సిన స్థానంలో ఉన్నవారే.. "నోరు మూసుకో.. కేసు వదిలేయ్.. లేదంటే లోపల వేస్తాం" అని బెదిరింపులకు దిగడం పరాకాష్టకు నిదర్శనం. అక్రమాల పుట్ట.. ఓర్వకల్లు రెవెన్యూ.

మిగతా 4 లో ..

# పార్లమెంట్‌లో మహిళలకు అన్యాయం -సీఎం చంద్రబాబు



● పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రతిపక్షాలు అడ్డుకోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. పార్లమెంట్‌లో జాతికి విద్రోహం చేశారని, మహిళలకు అన్యాయం జరిగిందన్నారు. పార్లమెంట్‌లో మహిళల 33 శాతం రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న రోజు దేశ చరిత్రలో 'బ్లాక్ డే' అంటూ వ్యాఖ్యానించారు .

## కార్మికుల సమ్మె బాట



హైదరాబాద్, ఏప్రిల్ 21: తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మె అంశం కీలక మలుపు తిరిగింది. టీజీఎస్ఆర్టీసీ జేఏసీ, ప్రభుత్వ ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు విఫలమవడంతో కార్మికులు సమ్మె బాట పట్టాలని నిర్ణయించారు. తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మె అంశం కీలక మలుపు తిరిగింది. టీజీఎస్ఆర్టీసీ జేఏసీ ప్రభుత్వ ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు విఫలమవడంతో సమ్మె బాట పట్టాలని జేఏసీ నాయకులు నిర్ణయించారు. తాజా చర్చల్లో సమస్యలకు తక్షణ పరిష్కారం కనిపించలేదని తెలిపారు .

## ఏపీ సర్కార్ కీలక నిర్ణయం

అమరావతి, ఏప్రిల్ 21 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భవన నిర్మాణదారులకు, భూ యజమానులకు భారీ ఊరటనిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఖాళీ స్థలాలపై పన్ను చెల్లింపు విధానంలో సవరణలు చేస్తూ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భవన నిర్మాణదారులకు, భూ యజమానులకు భారీ ఊరటనిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఖాళీ స్థలాలపై పన్ను చెల్లింపు విధానంలో సవరణలు చేస్తూ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన చట్ట సవరణలకు అనుగుణంగా, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్ అధికారిక జీవోను విడుదల చేశారు .

## ప్రచారానికి తెర -23న ఓటింగ్




న్యూఢిల్లీ: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంతో పాటు పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్‌కు ప్రచారం మంగళవారం సాయంత్రం 6 గంటలతో ముగిసింది.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంతో పాటు పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్‌కు ప్రచారం మంగళవారం సాయంత్రం 6 గంటలతో ముగిసింది. ఈనెల 23న రెండు రాష్ట్రాల్లోనూ పోలింగ్ జరుగనుంది.

# ఒప్పందం లేకపోతే యుద్ధమే



ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం అమల్లో ఉన్న తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం ముగింపు దశకు చేరుకోవడంతో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. బుధవారంతో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం గడువు ముగియనుంది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. కాల్పుల విరమణ ఒప్పందం గడువు ముగిసిన తర్వాత ఇరాన్‌తో యుద్ధానికి సిద్ధమవుతామని ప్రకటించారు. 'కాల్పుల విరమణ గడువు ముగిసేలోగా ఒప్పందం కుదరకపోతే, ఇరాన్‌తో తిరిగి యుద్ధానికి వెళ్లడానికి మేం సిద్ధంగా ఉన్నాం' అని ట్రంప్ ప్రకటించారు. ఈ రోజు (మంగళవారం) ఇస్లామాబాద్‌లో ఇరాన్, అమెరికా ప్రతినిధుల మధ్య రెండో దఫా శాంతి చర్చలు జరగాల్సి ఉంది. అయితే బెదిరింపుల నీడలోనూ, అమెరికా నావికా దిగ్బంధనం కొనసాగుతున్న నేపథ్యంలోనూ చర్చలు జరపబోమని టెహ్రాన్ స్పష్టం చేసింది. ముందుగా అమెరికా తన చర్యలను ఆపాలని డిమాండ్ చేసింది.

# డీఎంకే, కాంగ్రెస్ పార్టీలపై సీఎం చంద్రబాబు ఫైర్



● తమిళనాడులో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఎన్డీయే తరఫున ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. సోమవారం నాడు కోయంబత్తూరులో వ్యాపారవేత్తలు, వివిధ రంగాల నిపుణులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా డీఎంకే, కాంగ్రెస్ పార్టీలు మహిళలకు ద్రోహం చేశాయని ఆరోపించారు. మహిళలకు రిజర్వేషన్లు రాకుండా ఆ పార్టీలు అడ్డుకున్నాయని మండిపడ్డారు. రాజకీయ ఎజెండాతోనే ఇలా చేశాయని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్లపై ప్రధాని నరేంద్ర మోదీ గొప్ప నిర్ణయం తీసుకుంటే డీఎంకే, కాంగ్రెస్ పార్టీలు నిరుగార్చాయని మండిపడ్డారు .

## జగన్ మహిళా 'కక్ష'పాతి



అధికారంలో ఉన్నప్పుడు మహిళలకు వైసీపీ ప్రభుత్వం చేసిందేమీ లేదన్న విమర్శలు ఉన్నాయి. అయినా జగన్ హయాం.. మహిళలకు స్వర్ణ యుగం అంటూ పార్టీ నేతలు గొప్పలు. అధికారంలో ఉన్నప్పుడు మహిళలకు వైసీపీ ప్రభుత్వం చేసిందేమీ లేదన్న విమర్శలు ఉన్నాయి. అయినా జగన్ హయాం.. మహిళలకు స్వర్ణ యుగం అంటూ పార్టీ నేతలు గొప్పలు చెప్పుకొంటున్నారు. మహిళలకు జగనే రక్షకుడు అన్నట్లు ఊదరగొట్టేస్తున్నారు. జగన్ మహిళా పక్షపాతి అని వైసీపీ నేతలు అంటూ ఉంటే.. కాదు కాదు కక్షపాతి అన్నది కూటమి నేతల మాట. 'మహిళలపై జరిగిన అత్యాచారాలు, అకృత్యాలు గుర్తులేవా.. అమరావతి మహిళా రైతులను వేధించి చిత్రహింసలకు గురి చేసిన విషయాన్ని మరచిపోయారా.రాజధాని కోసం ఉద్యమించిన మహిళా రైతులను పోలీసు బూటు కాళ్లతో తన్నించిన విషయం జ్ఞప్తికి రావడం లేదా.. తల్లి విజయమ్మ, చెల్లి షర్మిలకు జగన్ అన్యాయం చేసిన అంశం.. వైసీపీ మహిళా నేతలకు గుర్తు లేదా'.. అలాంటి జగన్ మహిళా కక్షపాతి కాక.. పక్షపాతి ఎలా అవుతారన్న ప్రశ్నకు సమాధానం చెప్పలేకపోతున్నారా.. జగన్‌ను మహిళా పక్షపాతిగా కీర్తిస్తున్న వైసీపీ నేతలపై ఇన్‌సైడ్ స్టోరీ.

## సీఎం చంద్రబాబు పర్యటన రేపు



మండలంలోని జడ్.చింతువ పంచాయతీ పరిధిలో గజిరెడ్డిపాలెంలో ఏర్పాటు చేయనున్న రెన్యూ ఫొటో వోల్టాయిక్స్ సోలార్ ప్లాంట్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ నెల 23వ తేదీన శంకుస్థాపన చేయనున్నట్టు కలెక్టర్ విజయకృష్ణన్ చెప్పారు. ఆమె మంగళవారం ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్,రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులతో ఇక్కడ సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖలకు అప్పగించిన పనుల పురోగతి గురించి సంబంధిత అధికారులను అడిగారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, సీఎం పర్యటన సందర్భంగా ఎక్కడా లోటుపాట్లు లేకుండా పక్కాగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శంకుస్థాపన అనంతరం నిర్వహించే సభకు పెద్దఎత్తున ప్రజలు హాజరవుతారన్నారు. వాహనాల పార్కింగ్, తాగునీరు, ఇతర సదుపాయాల విషయంలో లోటుపాట్లు లేకుండా చూడాలని అన్నారు. సీఎం పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు.కలెక్టర్ విజయకృష్ణన్, విశాఖ రేంజ్ ఐజీ గోపీనాథ్ జట్టి, ఎస్పీ తుహిన్ సిన్హా, జాయింట్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్, అదనపు ఎస్పీ ఎల్.మోహన్‌రావు, చిత్తూరు ఎస్పీ బి.హేమంత్, తదితర ఉన్నతాధికారులు పరిశీలించారు. భూమిపూజ చేయనున్న ప్రదేశం, హెలిప్యాడ్, సభా ప్రాంగణం, ప్రజలకోసం ఏర్పాటు చేసిన గ్యాలరీలు, వాహనాల పార్కింగ్ స్థలాలను తిలకించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఐజీ, ఎస్పీలు మాట్లాడుతూ, ప్రొటోకాల్ నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు.

# సింగవరంలో దాడి వ్యక్తికి రక్త గాయాలు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 21:**

బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామంలో సోమవారం రాత్రి జరిగిన ఒక దాడిలో మండ్ల విజయకుమార్ అనే వ్యక్తికి రక్త గాయాలయ్యాయని ఎస్సై జగన్మోహన్ తెలిపారు. సోమవారం రాత్రి మండల విజయకుమార్ తో పాటు వెంకటేశ్వర్లు అనే వ్యక్తి హమాలీ కూలీల విషయంలో చర్చించుకుంటున్నారు. ఈ విషయాన్ని గమనించిన కొందరు వ్యక్తులు విజయకుమార్ వెంకటేశ్వర్లు వాదులా డుకుంటున్నారని వెంకటేశ్వర్లు తమ్ముడు నాగలింగంకు సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న నాగలింగం వెనుక ముందు ఆలోచించకుండా ఇనుపరాడ్డు తో వచ్చి విజయ్ కుమార్ తలపై గట్టిగా కొట్టడంతో విజయకుమార్ కు తలపై రక్త గాయాలయ్యాయి. ఈ విషయం తెలిసిన పోలీసులు రాత్రికి రాత్రి సంఘటన స్థలానికి చేరుకొని విచారించారు. విజయ్ కుమార్ ను చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జగన్మోహన్ పేర్కొన్నారు.

# కర్నూలులో ఖాకీల 'సింహ' గర్జన

**చైన్ స్నాచర్ల ఆటకట్టించిన సీఐ విక్రమ్ సింహ బృందం**

**రెప్పపాటులో స్పందన..**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



హైవేపై సినిమా ఫీట్లు.. బవారియా గ్యాంగ్ సభ్యుడి అరెస్ట్ పల్సర్ మోటార్ సైకిల్, బంగారు ముక్క స్వాధీనం । పరారీలో మరో ముద్దాయి నగరంలో వరుస చైన్ స్నాచింగ్‌లతో కలకలం రేపిన ఉత్తర్ ప్రదేశ్ 'భవారియా గ్యాంగ్' ఆటకట్టించారు కర్నూలు పోలీసులు. తమ మార్కు వ్యూహ ప్రతివ్యూహాలతో, సీఐ విక్రమ్ సింహ నేతృత్వంలోని బృందం సంచలన విజయం సాధించింది. ప్రాణాలకు తెగించి దొంగలను వెంబడించి, ఒకరిని చాకచక్యంగా అదుపులోకి తీసుకుంది. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గారి పర్యవేక్షణలో సాగిన ఈ ఆపరేషన్, పోలీస్ వ్యవస్థలోని పట్టుదలకు నిదర్శనంగా నిలిచింది. వివారాల్లోకి వెళితే.. ఏప్రిల్ 9వ తేదీ రాత్రి కర్నూలు నగరం రెండు ఘోర చైన్ స్నాచింగ్ సంఘటనలతో ఉలిక్కిపడింది. సాయినాథ్ నగర్ లో మొదటి దాడి: రాత్రి 8 గంటల సమయంలో, గుత్తి పెట్రోల్ బంక్ సమీపంలో ఫోన్ మాట్లాడుకుంటూ నడుస్తున్న వివాహితను హెల్మెట్లు, జెర్కిన్ లు ధరించిన ఇద్దరు మగ వ్యక్తులు నల్లటి పల్సర్ బైక్ పై సమీపించారు. రెప్పపాటులో ఆమె మెడలోని బంగారు గొలుసును తెంచుకుని హైవే వైపు పారిపోయారు. (క్రైం నెం. 88/2026) సంతోష్ నగర్ లో రెండో దాడి.. వృద్ధురాలి ధైర్యం: అదే రోజు రాత్రి 10 గంటల సమయంలో, సంతోష్ నగర్ లో ఇంటి బయట కూర్చున్న నాగమణి అనే వృద్ధురాలిపై అదే దొంగలు దాడికి తెగబడ్డారు. ఒక వ్యక్తి ఆమెను పట్టుకుని కత్తి చూపించి బెదిరించి బంగారు గొలుసు లాక్కున్నారు. వృద్ధురాలు ధైర్యంగా గట్టిగా కేకలు వేయడంతో, ఆమె కొడుకు మరియు మనవడు బయటకు వచ్చారు. దొంగలు బైక్ ఎక్కి పారిపోతుండగా, వృద్ధురాలి మనవడు ప్రాణాలకు తెగించి వారిని పట్టుకోవడానికి ప్రయత్నించాడు. ఈ క్రమంలో బైక్ అదుపు తప్పి దొంగలు కిందపడ్డారు. వారు వెంటనే లేచి తలో దిక్కుకు పారిపోయారు. రంగంలోకి సింహం.. సీఐ విక్రమ్ సింహ మెరుపు దాడి సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, అక్కడ దొరికిన దొంగల పల్సర్ మోటార్ సైకిల్ (39 2653), కీ ప్యాడ్ ఫోన్ మరియు బ్యాగ్ లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు సీఐ విక్రమ్ సింహ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. సీఐ విక్రమ్ సింహ తన మార్కు టెక్నికల్ మరియు సైంటిఫిక్ దర్యాప్తును ప్రారంభించారు. స్వాధీనం చేసుకున్న ఫోన్, బైక్ రికార్డులు మరియు ఇతర ఆధారాలను వేగంగా విశ్లేషించారు. దొంగలు ఉత్తర్ ప్రదేశ్ లోని షాంలి జిల్లాకు చెందిన బవారియా గ్యాంగ్ సభ్యులైన మానవ్ మరియు హరి ప్రకాష్ అని గుర్తించారు. సీఐ విక్రమ్ సింహ తన నెట్‌వర్క్‌ను యాక్టివ్ చేసి, నిందితుల కదలికలపై నిఘా ఉంచారు. వారు నగరంలోనే బాలాజీ నగర్ సమీపంలో ఉన్నారనే సమాచారం అందగానే, సింహంలా మెరుపు దాడి చేసి, నిందితులలో ఒకరైన మానవ్ ను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి దొంగిలించిన గొలుసులోని 2 గ్రాముల బంగారు ముక్కను స్వాధీనం చేసుకుని, అతన్ని రిమాండ్ కు పంపారు. దొంగల హిస్టరీ..వీరిద్దరూ అంతర్రాష్ట్ర దొంగల గ్యాంగ్. వీరిపై బెంగుళూరు మరియు చుట్టుపక్కల ప్రాంతాలలో 16 కి పైగా కేసులు, హర్యానా, ఢిల్లీ, ఉత్తర్ ప్రదేశ్ లలో 15 కి పైగా దొంగతనం కేసులు ఉన్నాయి. ఈ నెల 7వ తేదీన బెంగుళూరు వచ్చి, అక్కడి నుండి అనంతపురం చేరుకుని కొవ్వూరు నగర్ లో ఛ్రూ39 జీూ 2653 నెంబర్ గల పల్సర్ బైక్ ను దొంగిలించారు. అదే బైక్ పై కర్నూలు వచ్చి ఈ ఘోర చైన్ స్నాచింగ్ లకు పాల్పడ్డారు. సీఐ విక్రమ్ సింహ చాకచక్యం.. ప్రజల ప్రశంసలు వరుస దొంగతనాలతో భయాందోళనలకు గురైన నగర ప్రజలు, పోలీసులు వెంటనే స్పందించి, ప్రాణాలకు తెగించి దొంగలను వెంబడించి, చేజ్ చేసి పట్టుకోవడాన్ని హర్షిస్తున్నారు. ముఖ్యంగా సీఐ విక్రమ్ సింహ చూపిన ధైర్యం, టెక్నికల్ చాకచక్యంపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఖాకీలు అనుకుంటే ఎంతటి దొంగలనైనా, ఎక్కడున్నా పట్టుకుంటారని ఈ ఆపరేషన్ నిరూపించింది. పరారీలో ఉన్న మరో ముద్దాయి హరి ప్రకాష్ కోసం పోలీసులు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. త్వరలోనే అతన్ని కూడా పట్టుకుంటామని పోలీసులు ధీమా వ్యక్తం చేశారు.

# రాత్రివేళల్లో కర్నూలు పోలీసుల కట్టుదిట్టమైన విజిబుల్ పోలీసింగ్












**నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు.**

**ఫుట్ పట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు.**

**÷ నైట్ విజన్ డ్రోన్ కెమెరాలతో గట్టి నిఘా**

**పల్లె వెలుగు కర్నూలు క్రైమ్**

జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూలు పట్టణ పరిధిలో సోమవారం రాత్రి నుండి తెల్లవారుజాము వరకు విజిబుల్ పోలీసింగ్‌ను కట్టుదిట్టంగా నిర్వ హించారు. ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిర క్షణ లక్ష్యంగా ఈ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కర్నూ లు వన్‌టౌన్ సిఐ మారుతి శంకర్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి కొండారెడ్డి బురుజు నుండి పాత బస్తీ, రాజ్ విహార్, బళ్లారి చౌరస్తా తదితర ప్రాంతాల్లో విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహిం చారు. ఈ డ్రైవ్‌లో మొత్తం 14 బ్లూ కోల్ట్స్ బృందాలు, 4 క్యూఆర్టీ బృందాలు పాల్గొని కట్టుది ట్టంగా తనిఖీలు చేపట్టాయి పోలీస్ సిబ్బంది వివిధ ప్రాంతాల్లో ఫుట్ పట్రోలింగ్ నిర్వహిస్తూ అనుమా నితుల కదలికలను నిశితంగా గమనించారు. ముఖ్యంగా రాజ్ విహార్ సెంటర్ వద్ద ఆధునిక ఫింగ ర్ ప్రింట్ స్కానర్ సహాయంతో అనుమానితులను చెక్ చేసి వారి వివరాలను సేకరించారు. అదేవి ధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి మద్యం సేవించి వాహ నాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకున్నారు. కోడుమూరు రోడ్ వై జంక్షన్ వద్ద "స్టాప్ అండ్ వాష్" కార్యక్రమం నిర్వహించి వాహనా లను తనిఖీ చేశారు. సైబర్ ల్యాబ్ సిబ్బంది సహకారంతో నైట్ విజన్ డ్రోన్ కెమెరాల ద్వారా కీలక ప్రాం తాల్లో ప్రత్యేక నిఘాను పెంచారు. దండిగేరి ప్రాంతంలో రౌడీ షీటర్ లక్ష్మన్నను కౌన్సిలింగ్ చేశారు. ప్రజలలో భద్రతాభావాన్ని పెంపొం దించేందుకు, నేరాలకు అడ్డుకట్ట వేయడానికి విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాలు నిరంతరం కొనసా గుతాయని పోలీసు అధికారులు తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తూ, ఎక్కడైనా సమస్యలు ఉంటే అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 / 100కు సమాచారం ఇవ్వా లని సూచించారు.

# వివో ఏలకు స్మార్ట్‌ఫోన్ల పంపిణీ ప్రారంభం





**జిల్లాలో 1,086 మంది లబ్ధిదారులకు 5జి ఫోన్లు.**

**స్వయం సహాయక సంఘాల సేవలకు సాంకేతిక బలం.**

**మొబైల్ బుక్ కీపింగ్‌తో ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకత.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జి ఎస్) కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్ (వివో ఏ ఎస్) కు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి రాజకుమారి పేర్కొన్నారు మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో విఓఏ లకు స్మార్ట్‌ఫోన్లను పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో సాంకేతిక సహకారాన్ని బలోపేతం చేసే దిశగా నంద్యాల జిల్లాలో విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లకు స్మార్ట్‌ఫోన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ స్మార్ట్‌ఫోన్లు కీలకంగా ఉపయోగపడతాయని ఆమె పేర్కొన్నారు. జిల్లాలోని మొత్తం 1,086 మంది వివో ఏ లకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అత్యాధునిక 5జి సదుపాయం కలిగిన స్మార్ట్‌ఫోన్లు పంపిణీ చేయడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం నియోజకవర్గాల వారీగా ప్రజా ప్రతినిధుల సమక్షంలో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ స్మార్ట్‌ఫోన్లు గ్రామీణ మహిళా సంఘాల అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. సంఘాల ఆర్థిక లావాదేవీలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం సులభతరం అవుతుందని, ముఖ్యంగా మొబైల్ బుక్ కీపింగ్ నిర్వహణకు ఇది ఎంతో దోహదపడుతుందని తెలిపారు. అలాగే 'మన డబ్బులు మన లెక్కలు' వంటి ఆర్థిక నిర్వహణలో పారదర్శకత పెంపొందించేందుకు ఈ పరికరాలు ఉపయుక్తమవుతాయని చెప్పారు. ప్రభుత్వ పథకాల సమాచారాన్ని వేగవంతంగా గ్రామీణ ప్రజలకు చేరవేయడంలో కూడా ఈ స్మార్ట్‌ఫోన్లు కీలకంగా ఉపయోగపడతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామీణాభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో సాంకేతికత వినియోగం మరింత విస్తరించాలని, వివో ఏ ఎస్ ఈ సదుపాయాన్ని సమర్థంగా వినియోగించి సంఘాల పురోగతికి కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ బాలరామిరెడ్డి మృతి బాధాకరం :రవీంద్రారెడ్డి

**పోరుమామిళ్ల, ఏప్రిల్ 21 ( పల్లె వెలుగు )**



సీనియర్ జర్నలిస్ట్ బాలరామి రెడ్డి మృతి పట్ల బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి సంతాపం తెలిపారు. మంగళవారం ఆయన స్వగ్రామం వెంకటాపురం వెళ్లి బాలరామి రెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రవీంద్రారెడ్డి మాట్లాడుతూ.. బాలరామి రెడ్డి గారు జర్నలిజం రంగానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. "ఎన్నో దశాబ్దాలుగా నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చారు. సమాజ శ్రేయస్సు కోసం, బడుగు బలహీన వర్గాల గొంతుకగా నిలిచారు. యువ జర్నలిస్టులకు మార్గదర్శకంగా నిలిచిన ఆయన లేని లోటు పాత్రికేయ లోకానికి తీరనిది" అని అన్నారు. బాలరామి రెడ్డి గారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. రవీంద్రారెడ్డి వెంట స్థానిక నాయకులు, పలువురు జర్నలిస్టులు ఉన్నారు.

# జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిరోజు 'స్టాప్ - వాష్ అండ్ గో' కార్యక్రమం నిర్వహణ







**ప్రజల భద్రతే లక్ష్యంగా విస్తృత తనిఖీలు.**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

రోడ్డు ప్రమాదాలు నియంత్రించుటకు ప్రతిరోజు జిల్లా వ్యాప్తంగా ప్రధాన రహదారులలో స్టాప్ – వాష్ అండ్ గో" కార్యక్రమం నిర్వహించడంతో పాటు వాహనాలు తనిఖీ చేయాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు పోలీస్ అధికారులు వారి సిబ్బంది సహాయంతో ప్రైవేట్ వాహనాలు,ఆర్టీసి ట్రావెలింగ్ బస్సులలో ముఖ్యంగా రాత్రి పూట తిరిగే వాహనాలలో ప్రజల భద్రతను దృషిలో ఉంచుకొని రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు మరియు సరైన భద్రతా చర్యలు,జాగ్రత్తలు పాటించాలని బస్సులలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. రోడ్డుప్రమాదాల నివారణకు నంద్యాల పోలీసులు అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు జిల్లా రాత్రిపూట తిరిగే వాహనాలను ఆపి "స్టాప్ – వాష్ అండ్ గో" కార్యక్రమం నిర్వహిస్తున్నారు. జిల్లాలోని కడప నుండి నంద్యాల హైవే,కర్నూలు నుండి విజయవాడ వెళ్ళే వాహనాలు,నంద్యాల నుండి కర్నూలు ఎన్ హెచ్ 44 హైవే,కర్నూలు నుండి బెంగుళూరు వైపు వెళ్ళే వాహనాలు మరియు జిల్లాలో ముఖ్యమైన ప్రాంతాలలో ఈ "స్టాప్ – వాష్ అండ్ గో"కార్యాక్రమం నిర్వహించడం జరిగింది.అంతేకాక వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు, డ్రైవర్ల లైసెన్సుల వంటి భద్రతా ప్రమాణాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలిస్తున్నారు. వాహనాలు నడిపే సమయంలో ప్రమాదాలు జరగకుండా జాగ్రతలు తీసుకోవాలని డ్రైవర్లకు గుర్తు చేస్తున్నారు. వాహనాలను అతి వేగంతో నడపకుండా, రాంగ్ రూట్ లో వెళ్ళకుండా, పరిమితికి మించి ప్రయాణీకులకు ఎక్కించుకునే డ్రైవర్లపై చర్యలు తీసుకుంటామని నంద్యాల జిల్లా పోలీసులు తెలియజేశారు.

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరోగ్యం బాగుండాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన జనసేన నాయకులు








**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

నంద్యాల బస్టాండ్ ఆవరణంలోని అభయ ఆంజనేయస్వామి ఆలయంలో ఇటీవలే శస్త్ర చికిత్స చేయించుకున్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలు బాగుండాలని పూజలు నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అనారోగ్యం నుంచి పూర్తిగా కోలుకోనీ ప్రజాసేవలో పునరంకితం కావాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జనసేన సమన్వయకర్త పిడతల సుధాకర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి రవి, జనసేన నాయకులు దొడ్ల సురేష్ చౌదరి, సింహాసనం నగేష్, నందిగళ్ళ సందీప్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. పవన్ కళ్యాణ్ గోత్రనామాలతో కుంకుమార్చన నిర్వహించి భక్తులకు ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళ దొడ్ల అనూష, దేశం గిరిబాబు ,పురుషోత్తం రెడ్డి, అబ్దుల్ భాష , లాయర్ శివ , శంకర్, అంజి, షేక్ బాషా, అర్జున్ పాల్వాయి ,నాగార్జున, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ పోర్టల్ ద్వారా తన వివరాలను స్వచ్ఛందంగా నమోదు చేసుకున్న మంత్రి ఎన్ఎండి ఫరూక్





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల గాంధీ చౌక్ లో ఉన్న తన నివాసం నందు జనగణన కార్యక్రమంలో భాగంగా స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) ప్రక్రియలో ఆన్లైన్ పోర్టల్ ద్వారా తన వివరాలను స్వచ్ఛందంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ శాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ నమోదు చేసుకున్నారు.. మొత్తం 33 ప్రశ్నలతో కూడిన ఈ సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను నంద్యాల తాసిల్దార్ శ్రీనివాసులు, నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న వివరించారు. అనంతరం మంత్రి ఫరూక్ స్వయంగా ంవ.ఎవఅంబం.స్త్రశీజ.ఱఅ వెబ్ సైట్ ద్వారా వివరాలను నమోదు చేశారు . ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ఆర్థిక సంస్కరణలు, పేదల అభ్యున్నతికి జనగణన కీలకమని తెలిపారు . దేశంలోని మారుమూల గ్రామాల్లో నివసిస్తున్న ప్రతి వ్యక్తి కూడా తమ కుటుంబ వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, దేశ జనాభా లెక్కలు సక్రమంగా నమోదు కావడం ద్వారా అభివృద్ధి ప్రణాళికలు, యువతకు ఉపాధి అవకాశాలు, పరిశ్రమల స్థాపనకు దోహదపడుతాయని, ప్రపంచ దేశాల్లో మన దేశ స్థానాన్ని సుస్థిరం చేయడానికి ఈ జనగణన కీలక పాత్ర పోషిస్తుందని కావున ప్రజలందరూ పెద్దఎత్తున జనగణనలో పాల్గొని దేశాభివృద్ధికి దృఢమైన పునాది వెయ్యాలన్నారు. ఈ నెల 30 వ తేదీ వరకూ ప్రజలు స్వయంగా ఆన్ లైన్ లో తమ ఇళ్లకు సంబంధించిన వివరాలు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించామని, మే 1 తేదీ నుంచి 30 తేదీ వరకూ ఎన్యుమరేటర్ అధికారులు ఇంటింటికీ వెళ్లి భౌతికంగా ఇళ్ల గణన ప్రక్రియ కూడా చేపడతారని తెలియజేశారు.

# మహిళా సాధికారతకు 'ఇక్బాల్' భరోసా



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



లక్ష్మమ్మ కుట్టు శిక్షణ కేంద్రానికి రూ. 2 లక్షల విలువైన మిషన్ల వితరణ విశ్రాంత ఐజీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ ఉదారత । పేదల ఉపాధికి అండగా ఉంటామని హామీ మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని, పేద మహిళల ఉపాధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని విశ్రాంత రాయలసీమ ఐజీపీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ చాటిచెప్పారు. కర్నూలు నగరం 32వ వార్డు ముజఫర్ నగర్‌లోని టి.సి. లక్ష్మమ్మ కుట్టు శిక్షణ కేంద్రానికి ఆయన రూ. 2 లక్షల విలువైన అత్యాధునిక కుట్టు మిషన్లను విరాళంగా అందజేశారు. మంగళవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన చేతుల మీదుగా ఈ మిషన్లను ప్రారంభించి, శిక్షణ పొందుతున్న మహిళలకు అంకితం చేశారు. ఆదాయ వనరులే లక్ష్యం.. ఈ సందర్భంగా మహమ్మద్ ఇక్బాల్ మాట్లాడుతూ.. పేదలు నివసించే ప్రాంతాల్లో ఇలాంటి శిక్షణ కేంద్రాలు కేవలం నేర్చుకోవడానికే పరిమితం కాకుండా, శాశ్వత ఉపాధి కేంద్రాలుగా వెలుగొందాలని ఆకాంక్షించారు. మరుగుదొడ్ల నిర్మాణం: శిక్షణ కేంద్రంలో మహిళల సౌకర్యార్థం త్వరలోనే మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మార్కెటింగ్ సదుపాయం: శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు సరైన ఆదాయ వనరులు, మార్కెటింగ్ సదుపాయం కల్పించేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. గ్రంథాలయానికి ఆర్థిక చేయూత సేవా దృక్పథంతో ఇక్బాల్ గారు కేవలం కుట్టు కేంద్రానికే కాకుండా, జ్ఞాన సంపాదనకు నిలయమైన టి.సి. నరసింహయ్య గ్రంథాలయాన్ని కూడా సందర్శించారు. అక్కడ గ్రూప్-2 పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత కోసం స్టడీ మెటీరియల్ కొనుగోలు నిమిత్తం రూ. 10,000 నగదును గ్రంథాలయ అధ్యక్షులు కె. ప్రభాకర్‌కు అందజేశారు. ప్రముఖుల ప్రశంసలు మహిళల సమస్యలను గుర్తించి తక్షణమే స్పందించిన ఇక్బాల్ గారిపై ఐద్వా మరియు సిపిఎం నాయకులు ప్రశంసల జల్లు కురిపించారు. ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి కె. ప్రభాకర్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దీన్ గారి సహకారం, మహమ్మద్ ఇక్బాల్ గారి పెద్ద మనసుతో ఈ కేంద్రానికి కొత్త వెలుగులు వచ్చాయని కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు: ఈ వేడుకలో ట్రాఫిక్ సిఐ ఎస్. మన్సూరుద్దీన్, సిపిఎం నగర నాయకులు కె. సుధాకరప్ప, లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాబు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు జి. ధనలక్ష్మి, లక్ష్మిభాయ్, శిక్షకురాలు కుమారి, గ్రంథాలయ నిర్వాహకులు ఎస్. బషీర్, స్థానిక నాయకులు విజయ్ కుమార్, షంశీర్, ముక్తియార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫేస్ యాప్ వల్ల ఇబ్బందులు పడుతున్న ఉపాధి హామీ కార్మికులు

**పాత పద్ధతిలోనే ఉపాధి కార్మికులకు కొనసాగించాలి.**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**



నంద్యాల జిల్లాలో ఫేస్ యాప్ వల్ల గ్రామీణఉపాధి పనులు చేసే కార్మికులకు పనులు చేసేందుకు టైం వృధా అవుతుంది నెట్ వర్క్ లేనందున పేర్లు తీసుకోవడం లేదని కావున పాత పద్ధతిలో ఉండాలని ఆంధ్రప్రదేశ్ వైశాల్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా గతంలో పనిముట్లకు నీళ్లకు చలువ పందిళ్లకు కలిపి ఉపాధి హామీ కార్మికునికి అకౌంట్లో జమ అయ్యేది కానీ ఇప్పుడు ఆ సదుపాయాలు లేకపోవడంతో ఉపాధి కార్మికులు తీవ ఇబ్బందులు గురవుతున్నారని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అలాగే కొనసాగించాలని ఏదైతే గతంలో ఉపాధి హామీ పథకానికి కేంద్రం ఇచ్చే నిధులు 90% ఇవ్వాలని రాష్ట్రాలపై భారం మోపద్దని ఉపాధి హామీ కార్మికులకు సకాలంలో డబ్బులు చెల్లించాలని పై నాయకులు డిమాండ్ చేశారు.

## జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కోలుకోవాలని పోరుమామిళ్లలో ప్రత్యేక పూజలు



**పోరుమామిళ్ల, ఏప్రిల్ 21 (పల్లె వెలుగు)**

వైఎస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకున్న స్థానిక జనసేన నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల జనసేన అధ్యక్షుడి సతీమణి శీలంశెట్టి విజయలక్ష్మి ఆధ్వర్యంలో పోరుమామిళ్ల పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయంలో పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తిపూర్వకంగా ప్రత్యేక పూజలు చేసి ఆయనకు ఆరోగ్యం చేకూరాలని ప్రార్థించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నగిరి రమణయ్య, బొల్లు వెంకటసుబ్బయ్య, ఎక్కులూరి సిద్దు తదితరులు పాల్గొన్నారు. జనసేన అధినేత ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని స్థానిక నాయకులు ఆకాంక్షించారు.

## బాలికలకు హెచ్‌పీవీ టీకా గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణకు బంగారు అవకాశం



**బద్వేల్ ఏప్రిల్ 21 ( పల్లె వెలుగు)**

బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని సురేంద్ర నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 14 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలకు హెచ్‌పీవీ ( హెచ్ పి వి) వ్యాక్సిన్ ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వై. శ్రీనివాసులు మాట్లాడుతూ, మహిళల్లో ఎక్కువగా కనిపించే గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ టీకా అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తుందని తెలిపారు. అర్హులైన బాలికలు తప్పనిసరిగా ఈ టీకాను తీసుకోవాలని, ఇది పూర్తిగా సురక్షితమైనదని తల్లిదండ్రులకు, విద్యార్థినులకు వివరించారు. ఈ సందర్భంగా తోట్టి గారిపల్లె, సురేంద్ర నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా సుమారు 50 మంది బాలికలకు టీకాలు వేశారు. టీకా పొందిన లబ్ధిదారుల వివరాలను నమోదు చేసి, వ్యాధి నిరోధక టీకా సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో జి. సుబ్బారెడ్డి (ప్రధానోపాధ్యాయులు), బి. వెంగయ్య (డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్), ఏ. రామయ్య (అసిస్టెంట్ ప్రధానోపాధ్యాయులు), వి. జనార్దన్ రావు (హెల్త్ అసిస్టెంట్), ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం :విద్యుత్ శాఖ ఏఈ

**మహానంది, పల్లె వెలుగు**



ప్రజలకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే 'కరెంటోళ్ల జనబాట' ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.
మంగళవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో 'కరెంటోళ్ల జనబాట' కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ సరఫరా లోపాలు, సాంకేతిక సమస్యలు, ప్రజల ఫిర్యాదులను గుర్తించి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకే కరెంటోళ్ల జనబాట కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు అన్నారు.ఈ కార్యక్రమంలో లైన్మెన్ సుబ్రహ్మణ్యం, ఫీల్డ్ అసిస్టెంట్ సాదిక్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ డి పి ఐ ఆధ్వర్యంలో లీడర్స్ కౌన్క్లేవ్ విజయవంతం "భవిష్యత్తు మనదే" నినాదంతో నంద్యాలలో సమావేశం







**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

నంద్యాల: సోషియల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్ డి పి ఐ) ఆధ్వర్యంలో "హజూాణజు=హ జూచీజూాాఎజు భవిష్యత్తు మనదే" అనే విప్లవాత్మక నినాదంతో నంద్యాలలోని సూరజ్ గ్రాండ్ హోటల్‌లో లీడర్స్ కాన్క్లేవ్ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం రాజకీయ బలం, సామాజిక న్యాయం మరియు మైనారిటీల హక్కుల కోసం ఎస్ డి పీ ఐ పోరాట స్ఫూర్తిని మరింత బలోపేతం చేసింది. రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్లా ఖాన్ కార్యక్రమాన్ని ప్రారంభించి, జిల్లా మరియు అసెంబ్లీ కమిటీ నాయకులను ఉద్దేశించి ప్రసంగించారు. "ప్రతి నాయకుడు రాజకీయ ముఖం కావాలి. వెనకబడిన వర్గాల నుంచి నాయకత్వాన్ని తయారుచేయాలని అన్నారు. ఎవరికైనా అన్యాయం జరిగినా గట్టిగా నిలబడాలని తెలిపారు. సమాజ బాధ్యత తీసుకొని శాంతి, అభివృద్ధి కోసం పని చేయాలి" అని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా ఎస్ డి పి ఐ జాతీయ అధ్యక్షులు జనాబ్ ఎం.కె. ఫైజీ పాల్గొని నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా రాజకీయ వ్యూహం, కష్టపడే తత్వం తప్పనిసరి అని పేర్కొన్నారు. "ఒక నాయకుడు తన సుఖాలను త్యాగం చేసి, కష్టాల్లో కూడా అచంచలంగా ముందుకు సాగాలి. భవిష్యత్తు స్పష్టంగా ఎస్ డి పి ఐ దే. మా సానుకూల రాజకీయాలు దేశానికి కావాలి" అని ఉద్ధరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయి నాయకులు ఎన్ డబ్ల్యు సి సభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ ఇన్‌ఛార్జ్ జహీర్ అబ్బాస్ గారు, ఎన్ డబ్ల్యు సి సభ్యులు అతాఉల్లా ఖాన్ గారు, షేబా మెనై గారు పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్లా ఖాన్ , రాష్ట్ర జనరల్ సెక్రటరీలు కె.ఎస్. అన్వర్ , మహమ్మద్ గని కూడా ముఖ్య పాత్ర పోషించారు. జిల్లా, అసెంబ్లీ కమిటీలు, వార్డు స్థాయి నాయకులు, డబ్ల్యూఐఎం మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సమావేశం ఎస్ డి పి ఐ యొక్క బలమైన సంకల్పాన్ని, సామాజిక న్యాయం కోసం అచంచలమైన నిబద్ధతను మరోసారి రుజువు చేసింది.

# మండల పరిషత్ సర్వసభ్య సమావేశము





**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**


నంద్యాల జిల్లా గడివేముల మండల పరిషత్ అధ్యక్షురాలు ఏ నాగమద్దమ్మ అధ్యక్షతన జరిగినది ఈ సమావేశము నందు ప్రతి పౌరుడు సెల్ఫ్ ఎంయుమరేషన్ కింద అందరూ సంబంధిత లాగిన్ ద్వారా సెల్ఫ్ ఎన్యుమరేషన్ ద్వారా చేసుకొనవలయునని మరియు ప్రతి స్కీమ్ అమలుపై ప్రజల భాగస్వామ్యము అనగా ఐవిఆర్ఎస్ ద్వారా కాల్స్ వస్తున్నాయని వాటి మీద ప్రజలకు సరైన అవగాహన కల్పించి పబ్లిక్ పర్సుయేషన్ 100% ఉండాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వాసుదేవ గుప్తా తెలియజేశారు ఏవో అగ్రికల్చర్ ప్రభుత్వం జొన్నలకు క్వింటాకు రూ.3,699 మద్దతు ధర కల్పించి కొనుగోలు చేయడం జరుగుతుంది.ఒక ఎకరాకు సుమారు 20 క్వింటాల దిగుబడి ఆధారంగా గరిష్టంగా ఐదు ఎకరాల వరకు రైతుల నుంచి సివిల్ సప్లైస్ శాఖ , మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తుంది. గడివేముల మండలంలో 15,908 ఎకరాల్లో జొన్న పంట సాగు చేయడం జరిగింది. జొన్న పంట కొనుగోలులో హమాలీ చార్జీలుగా క్వింటాకు రూ.24.06 ప్రభుత్వం భరిస్తుంది. రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని కోరుతున్నాము. రీ సర్వే జరిగిన గ్రామాలలో పెసరవాయి ,గడివేముల ఈ గ్రామాలకు సంబంధించి జూన్ నెల మాసంలో రెండవ తేదీన పట్టాదారు పాస్ బుక్కులు మంజూరు చేయబడును తర్వాత మిగిలిన గ్రామాలలో గ్రాఫ్ ఈ కేవైసీ కార్యక్రమం జరుగుతున్నది ,ఐదవ విడత రి సర్వేలో భాగంగా గని గ్రామములో వి సర్వే నిర్వహించబోతున్నాం అని మండల తహసిల్దార్ వెంకటరమణ తెలియజేశారు. ఈ సమావేశంలో గౌరవ ఎంపీటీసీ సభ్యులు అన్ని గ్రామపంచాయతీల స్పెషల్ ఆఫీసర్లు అన్ని శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మృతుడితో 'ములాకాత్'.. వారసుడిపై 'ప్రతాపం'

మొదటి పేజీ తరువాయి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన మద్దయ్య 2021 అక్టోబర్ 5న మరణించారు. ఆయన పేరిట ఉన్న సర్వే నంబర్ 444లోని భూమిపై కన్నేసిన కొందరు రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తులు అధికారులతో కుమ్మక్కయ్యారు. జనవరి 4, 2025న చనిపోయిన మద్దయ్యే స్వయంగా వచ్చి, తన 1.4 ఎకరాల భూమిని అనకల పుల్లయ్య పేరిట మార్చమని కోరినట్లు అధికారులు రికార్డులు సృష్టించారు. చనిపోయిన వ్యక్తి ఆఫీసు మెట్లు ఎలా ఎక్కాడు? సాక్ష్యం ఎలా ఇచ్చాడు? అన్న కనీస ప్రశ్నలకు సమాధానం లేకుండానే అక్రమ మ్యూటేషన్ పూర్తి చేశారు. పోరాడుతున్న మల్లికార్జునపై వేధింపులు ఈ బండారం బయటపడటంతో మద్దయ్య కుమారుడు మల్లికార్జున అధికారులను నిలదీశారు. తన తండ్రి మరణ ధ్రువీకరణ పత్రం చూపిస్తూ న్యాయం చేయాలని కోరారు. అయితే, తప్పును సరిదిద్దాల్సిన అధికారులు రివర్స్ గేర్ వేశారు. తప్పుడు కేసులు: అక్రమాలను ప్రశ్నిస్తున్న మల్లికార్జునపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారు. బెదిరింపుల పర్వం: "ఈ కేసును వదిలేసి సైలెంట్‌గా ఉండు.. లేదంటే నీ ఉద్యోగానికి, భవిష్యత్తుకు ముప్పు వస్తుంది" అంటూ



కొందరు అధికారులు బహిరంగంగానే హెచ్చరిస్తున్నట్లు బాధితుడు వాపోతున్నాడు. పనిచేయని ఫిర్యాదులు: కలెక్టర్, ఆర్డీవో కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నా.. ఓర్వకల్లు అధికారుల 'మాయ' వల్ల ఫైళ్లు ముందుకు కదలడం లేదు. రిటైర్మెంట్ ముందే దోచుకోవడమే లక్ష్యమా? మండలంలోని కీలక బాధ్యతల్లో ఉండి, త్వరలో పదవీ విరమణ చేయనున్న ఒక అధికారి కనుసన్నల్లోనే ఈ తతంగం నడుస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పోయే లోపు వెనకేసుకోవాలనే ఆశతో బాధితుల నోరు నొక్కుతున్నారని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. మల్లికార్జునను టార్గెట్





చేస్తూ, అతన్ని ఒంటరిని చేసేందుకు రెవెన్యూ యంత్రాంగం కుట్రలు పన్నుతోంది. ప్రశ్నార్థకం.. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా? చనిపోయిన వ్యక్తి స్టేట్‌మెంట్ రికార్డు చేసిన అధికారులపై ఇప్పటి వరకు కనీస చర్యలు ఎందుకు తీసుకోలేదు? బాధితుడిని బెదిరిస్తున్న అధికారులకు అండగా నిలుస్తున్న వారు ఎవరు? ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, మల్లికార్జునకు రక్షణ కల్పించి, అక్రమ మ్యూటేషన్‌ను రద్దు చేయకపోతే రెవెన్యూ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పోవడం ఖాయం. "మా నాన్న చనిపోయారని తెలిసి కూడా, ఆయన బతికి వచ్చి సాక్ష్యం ఇచ్చారని రికార్డులు మార్చారు. ఇదేమిటని అడిగితే నన్ను పోలీసులతో బెదిరిస్తున్నారు. నాకు ఏదైనా జరిగితే ఈ అధికారులే బాధ్యులు." మల్లికార్జున, బాధితుడు.

# విశ్వబ్రాహ్మణుల అభివృద్ధికి 'చంద్రన్న' బాట.. అక్కున చేర్చుకున్న ప్రభుత్వం





బిసిల స్వేచ్ఛకు ఎన్టీఆరే పునాది.. మంత్రి సవితమ్మ ఉద్ఘాటన

అనంతపురంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్, డైరెక్టర్ల అభినందన సభ

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

సూర్యచంద్రులు ఉన్నంత కాలం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి చరిత్ర చిరస్థాయిగా నిలిచిపోతుందని, ఆ మహనీయుని వారసులైన విశ్వబ్రాహ్మణులను గౌరవించి, వారి అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం నగరంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయం నందు విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ డైరెక్టర్లకు ఘనంగా అభినందన సభ నిర్వహించారు. బిసిల పక్షపాతి తెలుగుదేశం: మంత్రి సవితమ్మ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సవితమ్మ మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల్లో బీసీలకు అసలైన స్వాతంత్రం వచ్చిందంటే అది స్వర్గీయ నందమూరి తారక రామారావు టీడీపీని స్థాపించిన తర్వాతేనని గుర్తుచేశారు. ఆనాడు ఆయన వేసిన పునాదులతోనే నేడు కార్పొరేషన్లు ఏర్పడ్డాయని తెలిపారు. నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అదే బాటలో నడుస్తూ, బీసీలను అక్కున చేర్చుకుని, ప్రత్యేకంగా విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించిన ఘనత దక్కించుకున్నారని కొనియాడారు. పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ముఖ్యంగా మీవీజు లోన్ల గురించి క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత డైరెక్టర్లపై ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు నాయుడు కలిసి రాష్ట్ర అభివృద్ధి కోసం లక్షల కోట్ల నిధులు కేటాయిస్తున్నారని, ఈ ఫలాలను సామాన్యులకు అందేలా చూడాలన్నారు. ప్రధానాంశాలు: కుల గణనలో ఐక్యత: మే నెలలో జరగబోయే కుల గణనలో పంచ వృత్తుల వారందరూ 'విశ్వబ్రాహ్మణ' కులం కిందే నమోదు కావాలని, జనాభా ప్రాతిపదికన ప్రభుత్వ పథకాల్లో సింహభాగం పొందాలని పార్వతమ్మ పిలుపునిచ్చారు. ఏకీకృత సంఘం: రాష్ట్రంలో ఉన్న సంఘాలన్నీ ఏకతాటిపైకి వచ్చి ప్రభుత్వానికి రిప్రజెంటేషన్ ఇస్తేనే జాతి అభివృద్ధి సాధ్యమని ఆమె పేర్కొన్నారు. పాల్గొన్న ప్రముఖులు ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొని ప్రసంగించారు. వీరితో పాటు రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం లీగల్ సెల్ చైర్మన్, ఆలయ ధర్మకర్తలు పి. గురు ప్రసాద్, ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు ఎస్.ఆర్. నాగభూషణం, ూజూ కిరణ్ కుమార్ మరియు కార్పొరేషన్ డైరెక్టర్లు, కుల సంఘం నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేవాలయ ప్రాంగణంలో జరిగిన ఈ అభినందన సభలో చైర్‌పర్సన్, డైరెక్టర్లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# పోలీస్ స్టేషన్ కు పొదుపు పంచాయతీ

బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 21 :





బ్యాంకు ద్వారా రుణం పొందిన మహిళలు, ప్రతినెల పొదుపు సొమ్మును సంబంధించిన గ్రూపు లీడర్ కు ఇస్తూ ఉన్నారు. అయితే తాము చెల్లించిన పొదుపు లీడర్ మింగేస్తున్న విషయాన్ని సదరు మహిళా సభ్యులు గుర్తించలేకపోయారు. తిరిగి రుణాన్ని పొందేందుకు బ్యాంకుకు వెళ్లి బ్యాంక్ అధికారులను సంప్రదిస్తే తాము తీసుకున్న రుణం ఇంకా పెండింగ్లో ఉందని చెప్పడంతో మహిళా సభ్యులు విస్తుపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సంఘటనకు సంబంధించి వెలుగు సమాఖ్య, మహిళా సభ్యులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం గ్రామానికి చెందిన కీర్తి మహిళా సంఘానికి సంబంధించి ఒక్కొక్క మహిళా సభ్యురాలికి 2023 సంవత్సరంలో 60 వేల రూపాయల చొప్పున బ్యాంకు అధికారులు రుణాన్ని మంజూరు చేశారు. తీసుకున్న రుణాన్ని మహిళా సభ్యులంతా ప్రతినెల గ్రూపు లీడర్ కు ఇస్తూ వస్తున్నారు. గత మూడేళు ్గా తాము తీసుకున్న రుణం పూర్తయింది అని తెలుసుకున్న మహిళలు కొత్తగా రుణాన్ని పొందినందుకు బ్యాంక్ అధికారులను సంప్రదించారు. కీర్తి గ్రూపుకు సంబంధించి ఇంకా లక్షా 50 వేల రూపాయలు బాకీ ఉందని బ్యాంకు అధికారులు చెప్పడంతో మహిళా సభ్యులు ఆందోళనలో పడిపోయారు. గ్రూపు సంబంధించి తాము మొత్తం సొమ్మును చెల్లించడం జరిగిందని, బాకీ ఉండటం ఏమిటని మహిళలు తోటి సంఘం లీడర్ ను ప్రశ్నించారు. ఈ విషయంపై పొదుపు మహిళలు గ్రూప్ లీడర్ తో వాగ్వాదానికి దిగారు. బ్యాంకులో చెల్లించాల్సిన 9 నెలలకు సంబంధించిన సొమ్ము విషయంపై సదరు గ్రూపుకు చెందిన రాణమ్మ,జ్యోతి,వసంతలు మంగళవారం బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో గ్రూపు లీడర్ పై ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై వెంటనే ఎస్ఐ జగన్మోహన్ వెలుగు సమాఖ్య సిసి వెంకటస్వామిని పిలిపించి విచారించారు. సదరు గ్రూప్ లీడర్ పై తోటి మహిళలు ఫిర్యాదు చేస్తే తాను కేసు నమోదు చేస్తానని ఎస్ఐ సీసీ తో పాటు మహిళలతో పేర్కొన్నారు. ఈ విషయంపై పొదుపు మహిళలతో పాటు సిసి తర్జనభర్జన పడిపోయి పోలీస్ స్టేషన్ నుండి బయటికి వచ్చారు. పోలీస్ స్టేషన్ ఆవరణలోనే మహిళలందరూ గ్రూప్ లీడర్ పై వాగ్వాదానికి దిగారు. ఈ విషయంపై జోక్యం చేసుకున్న సిసి వెంకటస్వామి గ్రూపు లీడర్ తో పాటు మహిళలందరినీ వెలుగు సమాఖ్య కార్యాలయానికి తీసుకొని వెళ్లారు. అక్కడ కూడా ఇదే విషయంపై మహిళలు గ్రూప్ లీడర్ వాదోపవాదాలు చెలరేగాయి. అయితే బ్యాంకులో బకాయి పడ్డ లక్ష 50వేల రూపాయల సొమ్మును ఎవరు చెల్లించాలన్న విషయంపై కూడా చర్చ జరిగింది. గ్రూపుకి ఇచ్చిన మొత్తం రెండు లక్షల 70 వేల రూపాయలు తాను నాలుగు నెలల సొమ్మును వాడుకోవడం జరిగిందని ఆ సొమ్మును రెండు నెలల కిందటే లక్ష ఇరవై వేల సొమ్మును జమ చేయడం జరిగిందని గ్రూప్ లీడర్ సమాఖ్యలో పేర్కొనడం జరిగింది. మిగతా 1,50,000 సొమ్ము నాకు సంబంధం లేదని, నేను చెల్లించనని సదరు లీడర్ ఖ రాకండిగా చెప్పేసింది. అయితే ఈ సొమ్మును ఎవరు చెల్లించాలి అంటూ మహిళలంతా తల పట్టుకొని కూర్చున్నారు. గ్రూపుకు సంబంధించి ఆమె లీడర్ కాబట్టి, ఆమెపై కేసు పెడదామని వెలుగు అధికారులు పేర్కొనడంతో సదరు లీడర్ వారిపై ఆగ్రహించినట్లుగా తెలుస్తోంది. నాపై మీరు కేసు పెడితే ఇక్కడే మందు తాగి మీ అందరిపై కేసులు పెడతానని సదరు లీడర్ గట్టిగా కేకలు వేయడంతో వెలుగు సమాఖ్య అధికారులతో పాటు తోటి మహిళా సభ్యులు హడలిపోయారు. అయితే ఈ విషయంపై గ్రామాన్ని సందర్శించి పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని సీసీ వెంకటస్వామి పేర్కొన్నారు. పర్యవేక్షణ లోపం పొదుపు మహిళా సంఘాల నిర్వహణ విషయంలో వెలుగు సమాఖ్య అధికారుల పర్యవేక్షణ లోపం కొట్టిచ్చినట్లుగా కనబడుతూ ఉంది. ప్రతినెల గ్రామాలను సందర్శించి పొదుపు సంఘాల నిర్వహణను, ప్రగతిని పర్యవేక్షించాల్సిన వెలుగు అధికారులు నాలుగు గోడలకే పరిమితమవుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. రెక్కలు ముక్కలు చేసుకుని, కష్టపడి సంపాదించిన సొమ్మును గ్రూపు లీడర్లకు చెల్లిస్తే వారు వాడుకున్నామని బహిరంగంగా చెప్పడాన్ని బట్టి చూస్తే, ఇందులో అధికారుల నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనబడుతూ ఉందని పొదుపు మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పొదుపు సంఘాల నిర్వహణకు గాను ప్రత్యేకంగా గ్రామాలలో బుక్కు కీపర్ లను నియమం చేయడం జరిగింది. వీరికి ప్రతినెలా వెలుగు సమాఖ్య అధికారులు పదివేల రూపాయల జీతాన్ని ఏర్పాటు చేశారు. ఒక్కొక్క బుక్కు కీపర్ పది 20 గ్రూపుల ను పర్యవేక్షించాల్సి ఉంటుంది. ప్రతినెల సంఘములో సభ్యులు బ్యాంకుల నుండి తీసుకున్న రుణాన్ని చెల్లిస్తున్నారా లేదా? అన్న విషయాలను పరిశీలించాల్సి ఉంటుంది. బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలను త్వరగా చెల్లించి కొ త్త రుణాలను పొందేలా వారిని ప్రోత్సహించాల్సి ఉంటుంది. విచిత్రం ఏమిటంటే నారాయణపురం గ్రామంలో మహిళా ఏర్పాటు చేయాల్సి ఉండగా, ఇక్కడ మాత్రం ఓ పురుషుడే బుక్ కీపర్ గా పనిచేస్తూ ఉండటం విచిత్రంగాను వింత గాను ఉంది. మహిళ బుక్ కీపర్ కాకుండా పురుషుడిని కీపర్ గా నియమించడం ఏమిటని వెలుగు అధికారులను ప్రశ్నిస్తే అది అంతేనంటూ చెప్పడం అధికారుల అలసత్వ వైఖరిని తెలియజేస్తూ ఉంది. గ్రామాలలో చాలా పొదుపు సంఘాలలో ఇలాంటి ఘటనలు సంఘటనలు చోటు చేసుకుంటున్నప్పటికీ బయటికి రావడం లేదు. తరచూ వెలుగు సమాఖ్య కార్యాలయంలో ఉత్తుత్తి సమావేశాలతో అధికారులు పొద్దుపుచ్చుతున్నారు. అధికారుల పనితీరు అంత వస్థినమ్మ, పోతినమ్మ అనే విధంగా తయారయింది.

# వంకను కూడా వదలని కబ్జా కోరులు

కబ్జాకు గురైన వంకను కాపాడండి.

తమకేమీ తెలియనట్టు వివరిస్తున్న అధికారులు.





ఆదోని (పల్లె వెలుగు):

ఆదోని నుంచి ఆలూరు రోడ్డు నూతన బైపాస్ సమీపంలో మేక వంక ను కుదించి చట్ట విరుద్ధంగా నిర్మించిన సిమెంట్ కాలువను తొలగించాలని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ అధికారులను డిమాండ్ చేశారు. ఈ మేరకు తనకు వచ్చిన సమాచారంతో నూర్ అహ్మద్ సదరు వంక ఆక్రమణ స్థలాన్ని పరిశీలించారు. ఇలా వంకలను కుదిస్తూ, ఎఫ్ టి యల్ అనగా ఫుల్ ట్యాంక్ లెవెల్ ను ధ్వంసం చేసి చిన్నా చితక వంకలు నిర్మిస్తే బ్యాక్ వాటర్ వల్ల ఆదోని పట్టణం ముంపునకు గురవుతోందని నూర్ అహ్మద్ ఆవేదన వ్యక్తంచేశారు. ఈ స్థాయిలో వంకలు ఆక్రమణలకు గురవుతున్నా అధికారులు నిద్ర పోతున్నారా? అని ఆగ్రహం వ్యక్తంచేశారు. వెంటనే మేక వంక సర్వే చేసి అన్ని ఆక్రమణలు తొలగించి వంకను యఫ్ టి యల్ మేర చదును చేసి రక్షించాలని కోరారు. లేని పక్షంలో ఆదోని వంకల సంరక్షణ కోసం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# పసుపు కుంకుమలు అందజేత



మహానంది, పల్లె వెలుగు

మహానంది మండలం ఆర్ఎస్ గాజులపల్లె గ్రామంలో ఇటీవల జరిగిన ఇద్దరి ఆడబిడ్డల పెళ్లిళ్లకు వారి తల్లిదండ్రులకు జనసేన పార్టీ తరపున పసుపు కుంకుమలను మంగళవారం రాత్రి అందజేశారు. జనసేన నాయకుడు నల్లబోతుల మల్లికార్జున మాట్లాడుతూ.. జనసేన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో,నిత్యం ప్రజల కోసం వారికి అవసరమైనప్పుడు కుల, మత బేధాలకు అతీతంగా సేవ చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ఇప్పటి వరకు 50 కుటుంబాలకు పైగా ఆడబిడ్డల పెళ్లిళ్లకు పసుపు కుంకుమలు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మారెడ్డి రామయ్య ,కామిని కిరణ్,బోనాసి ప్రసాద్, చిన్న కుళాయి , ప్రసాద్, మణి,శశికాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎల్ టికెట్ల అక్రమ దందా

హైదరాబాద్, ఏప్రిల్ 21 పల్లె వెలుగు

హైదరాబాద్ తో జరిగే మ్యాచుల్లో కాంప్లిమెంటరీ పాస్‌ల బిజినెస్ హైదరాబాద్‌లో జరిగే ఐపీఎల్ మ్యాచ్‌లలో కాంప్లిమెంటరీ పాస్‌ల దందా జోరుగా సాగుతున్నది. స్టేడియం కెపాసిటీని బట్టి ఇచ్చే సుమారు 4వేల టికెట్లను అడ్డగోలుగా అమ్ముకుంటున్నారు. హైదరాబాద్ తో జరిగే మ్యాచుల్లో కాంప్లిమెంటరీ పాస్‌ల బిజినెస్ హైదరాబాద్ తో జరిగే మ్యాచుల్లో కాంప్లిమెంటరీ పాస్‌ల బిజినెస్. 4వేల టికెట్లను అడ్డగోలుగా అమ్ముకుంటున్న వైనం. ఆర్థిక వ్యవహారమంతా హెచ్‌సీఏ షాడో సెక్రటరీదే! ఎస్ఆర్‌హెచ్ నిర్వహణలోనూ ఎంపీ తమ్ముడిదే హవా! చక్రం తిప్పుతున్న పోలీస్ అధికారి. హైదరాబాద్‌లో జరిగే ఐపీఎల్ మ్యాచ్‌లలో కాంప్లిమెంటరీ పాస్‌ల దందా జోరుగా సాగుతున్నది. స్టేడియం కెపాసిటీని బట్టి ఇచ్చే సుమారు 4వేల టికెట్లను అడ్డగోలుగా అమ్ముకుంటున్నారు. ఈ పాస్‌ల పంపిణీ మొత్తాన్ని బిగ్ బ్రదర్ సూచనల మేరకు షాడో సీఎంగా చెలామణి అవుతున్న ఆ 'రెడ్డి' అంతా చూసుకుంటున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఈయనకు తోడు కాంగ్రెస్ పార్టీకి అత్యంత అనుకూలంగా వార్తలు ప్రసారం చేసే 'పెద్ద' మీడియా సంస్థకు చెందిన వ్యక్తే.. హెచ్‌సీఏలో షాడో సెక్రటరీగా వ్యవహరిస్తున్నాడు. వీరిద్దరూ కలిసి సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) నుంచి వచ్చే కాంప్లిమెంటరీ పాస్‌లను గంపగుత్తగా నచ్చిన వారికి, డబ్బులిచ్చిన వారికి ఇష్టారీతిన పంచుతున్నట్టు తెలిసింది.

## ఎంఎన్ఆర్-ఈజీఎస్ 20వ సామాజిక తనిఖీ ప్రజా వేదిక: పారదర్శకతే లక్ష్యం జడ్పిటిసి ముత్యాల ప్రసాద్”



**పోరుమామిళ్ల, ఏప్రిల్ 21 ( పల్లె వెలుగు)**

పోరుమామిళ్ల మండలంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కి సంబంధించిన 20వ సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ మాట్లాడుతూ, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వామ్యమైన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. గ్రామీణ ఉపాధి పథకం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు పారదర్శకంగా ఉండాలని, ఎక్కడా అవినీతి చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి సంవత్సరం సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించడం ద్వారా పథకం అమలులో ఉన్న లోపాలను గుర్తించి, సరిదిద్దుకోవడానికి ఇది ఒక మంచి వేదికగా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయాలు, సూచనలు ప్రభుత్వానికి చేరేలా ఈ కార్యక్రమాలు కీలకంగా మారుతున్నాయని అన్నారు. అలాగే పనుల్లో నాణ్యత, పారదర్శకత పాటించడంతో పాటు, లబ్ధిదారులకు సమయానికి వేతనాలు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. గ్రామాభివృద్ధికి ఈ పథకం ఎంతో తోడ్పడుతోందని, ప్రజల సహకారం కూడా అవసరమని ముత్యాల ప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు అధికారులు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను నేరుగా వినడం ద్వారా వాటికి తక్షణ పరిష్కారాలు అందించేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. కార్యక్రమం సాఫల్యంగా ముగిసింది.

## భూ కాలుష్యాన్ని అరికట్టాలి - భూరక్షణే జన రక్షణ

**పల్లె వెలుగు:**

ప్రకృతి ప్రసాదిత మైన భూమిని మానవుడు తన స్వార్థ ప్రయోజనాల కోసం అనేక రకాలుగా నష్ట పరుస్తున్నాడు. మానవ జాతి మనుగడకు ఆధారమైన భూమిని అభివృద్ధి పేరుతో విధ్వసం చేస్తు ఆహార కొరత ను సృష్టించడం గమనార్హం. ఆహారం జీవనాన్ని ఇచ్చే భూమిని నాశనం చేస్తున్నాడు.భూమి పరిరక్షణ పర్యావరణ పరిరక్షణ పై అవగాహన చైతన్యాన్ని కలిగించడానికి ఏప్రిల్ 22వ తేదీ దరిత్రి దినోత్సవాన్ని (భూమి సంరక్షణ )నిర్వహించడం జరుగుతుంది. 2026 ధరిత్రి దినోత్సవం థీమ్. మన శక్తి బిమనగ్రహం మన గ్రహాన్ని కాపాడేందుకు మనం చేసే కృషి యొక్క ప్రాముఖ్యత తెలిపే దినం. కాలుష్యాన్ని అరికట్టడం ప్రజల్లో పర్యావరణ స్పృహ పెంచడం.హరిత శక్తి వినియోగంలి. సౌర పవన విరశక్తిపాలుగా ఇందులో వాడకాన్ని పెంచడం ప్లాస్టిక్ రహిత ప్రపంచాన్ని సృష్టించడం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ప్రకృతి పర్యావరణ రక్షణ చర్యలు చేపట్టడం.వాటిపైప్రజల్లో అవగాహన చైతన్యం కల్పిస్తారు.జీవవైవిధ్యం అవగాహన:ఈరోజు పర్యావరణ పరిరక్షణ‘ కాలుష్య నివారణ జీవవైవిద్యం‘ ఓజోన్ పొర క్షీణించడం లాంటి సమస్యలపై అవగాహన కల్పిస్తారు.55 సంవత్సరాల ఎర్త్ డే 192 దేశాల్లో జరుపుకుంటున్నారు. ఇందులో ఒక మిలియన్ ప్రజలు భాగస్వాములు అవుతారు. పర్యావరణ సమస్యల పరిష్కారానికి ప్రజల్లో చైతన్యం తేవడం. మేధావులు ‘విద్యావంతులను ఆదిశగా సమీకరించడం జరుగుతుంది. మనగాలి‘ సముద్రాలు‘ నీరు పర్యావరణ వ్యవస్థలు‘ వన్యప్రాణి సంరక్షణ‘ మానవ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఈరోజు పిలుపునివ్వడం జరుగుతుంది. ప్రజల మెరుగైన భవిష్యత్తు కోసం 2026 ధరిత్రి దినోత్సవం ( భూమి దినోత్సవం) అందరికి ఆరోగ్యకరమైన ‘స్థిరమైన సమానమైన‘ సంపన్నమైన భవిష్యత్తును నిర్మించడానికి పునరుత్పాదక శక్తిని ఉపయోగించడానికి కట్టుబడి ఉందాం అనే ప్రమాణాలతో కార్యాచరణతో ప్రపంచ దేశాల్లో ధరిత్రి దినోత్సవాన్ని జరుపుతారు. వ్యర్థాలుబి



భూసారం. గృహ వ్యర్థాలు ‘చెత్తాచెదారం వల్ల భూసారం దెబ్బ తింటుంది. మన దేశంలో ప్రతిస రోజూ 15 వేల టన్నుల కంటే ఎక్కువ చెత్త ఉత్పత్తి. అవుతున్నట్లు అనేక అధ్యయనాలు వెల్లడించాయి.వివిధ రకాల ప్లాస్టిక్ వ్యర్థాలు కొన్నివందల సంవత్సరాల వరకు భూమిలో నాశనం కాకుండా నిలువ వుండడం వల్ల భూమి ఉత్పాదకత శక్తి తగ్గుతుంది.జాతీయ ఉత్పత్తి ఉత్పాదకత తగ్గి ప్రజల ఆదా యాలు జీవన ప్రమాణాలు ఆశించినమేరకు పెరగధంలేదు. ప్లాస్టిక్ వ్యర్థాలు బి ఎకనామిక్ ఫోరమ్ ఆందోళన. పశువులు పక్షులు ప్లాస్టిక్ వ్యర్థాలను తినడం వల్ల చనిపోతున్నాయి. ప్లాస్టిక్ కాలుష్యం పర్యావరణానికి ప్రమాదకరంగా పరిణమించింది.వరల్డ్ ఎకనామిక్ ఫోరం నివేదిక ప్రకారం భారత్ లో ఏటా యాబై ఆరులక్షల టన్నుల చెత్త పోగుపడుతుంది.ఈ స్థితి ఇలానే కొనసాగితే2020 నాటికి దేశంలో 12 బిలియిన్ల చేత్తను శుభ్ర పరచడానికి వందల సంవత్సరాలు పట్టవచ్చునని వరల్డ్ ఎకనామిక్ ఫోరం తన సర్వేలో వ్యక్తం చేసింది. భూకాలుష్యంబి నివారణ చర్యలు. పెరుగుతున్న భూకాలు ష్యాన్ని అరికట్టే చర్యలు ప్రభుత్వాలు చేపట్టాలి.1) పెరుగుతున్న జనాభాను అరికట్టాలి. 2)భూమి ఉత్పాదకతను పెంచాలి3).ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి. 4)ఐర్లాండ్ దేశంలో మాదిరి ప్లాస్టిక్ వినియోగం పై భారీ జరిమానాలు విధించాలి.5) మలేషియా దేశంలో జరిమానాల మూలంగా ప్లాస్టిక్ వినియోగం 94 శాతం తగ్గింది.6)చిత్తడి నేలల పెంపకం 7)సామాజిక వనాల పెంపకం 8) చిట్టడవుల సంరక్షణ 9) ఉద్యాన వనాలు పబ్లిక్ పార్కులు 10) ప్రజల రిక్రియేషన్ సౌకర్యాలు పబ్లిక్ పార్కుల నిర్వహణ పాలనలో నగరాలలో రెసిడెన్షియల్ అసోసియేషన్‌లకు భాగస్వామ్యం కలిగించాలి. .11) భూమి ‘ నీరు సహజ వనరుల‘ సంరక్షణ ఉద్యమంగా కొనసాగాలి . 12)జీవావరణం పర్యావరణం కాలుష్య నియంత్రణ ఒకే కాలంలో జరుగాలి. 13)ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన చైతన్య సదస్సులు ప్రభుత్వం‘ స్వచంద సంస్థలు పౌరసమాజం‘ యువత సామాజిక ‘సాంస్కృతిక సంస్థలు సంయుక్తంగా నిర్వహించాలి. 14) ప్రకృతి వ్యవసాయం విధానాలను‘ గ్రామీణ ప్రాంతాలలో విస్తృత స్థాయిలో ప్రచారం చెయ్యాలి. సహజ పురుగు మందులు వేప కషాయం వంటి సహజ సిద్ధమైన పద్ధతుల ద్వారా చీడపీడలను నివారించాలి.పంట మార్పిడి ఒకే రకమైన పంటలు వేయకుండా మార్చి మార్చి వేయడం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడవచ్చు. సేంద్రియ వ్యవసాయ రసాయనిక ఎరువులకు బదులుగా పశువుల పేడా వర్మీ కంపోస్టు వంటి ప్రకృతి సిద్ధమైన ఎరువులు వాడాలి.15) భూమిని కాలుష్యం పరిచే రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలి.16)నీటి నిలువ భూమి కోత నివారణ నిర్వహణ విదానాలమీధ అవగాహన సదస్సులు నిర్వహించాలి.17) భూకాలుష్యానికి కారణమయ్యే పరిశ్రమల స్థాపనక ప్రభుత్వాలు అనుమతులు ఇవ్వకూడదు.18) భూమి ప్రకృతి కానుక.భూమి ప్రకృతి ప్రసాదితం . భూమి ప్రకృతి కానుక. భూమి పై జనాభాను పెంచగలం‘ కాని భూమినిపెంచలేం. 19) సంప్రదాయేతర ఇందన వనరుల వినియోగం పట్ల ప్రజలకు అవగాహన కలిగించాలి. సోలార్ ‘విద్యుత్ శక్తి ఉత్పత్తి. సామర్థ్యాన్ని పెంపొందించే కార్యాచరణతో ప్రభుత్వాలు ముందుకు వచ్చి భూరక్షణే జన రక్షణ అన్న స్పృహను సమాజంలో కలిగించాలి. నేదునూరి కనకయ్య అధ్యక్షులు ,తెలంగాణ ఎకనామిక్ ఫోరం,తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం,ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ కాలమిస్ట్(ఏప్రిల్ 22 అంతర్జాతీయ ( ప్రపంచ)‘ధరిత్రి దినోత్సవం సందర్భంగా)

## ఏప్రిల్ 24వ తేదీ న నంద్యాల జిల్లా స్థాయి చెస్ పోటీలు

**13 సంవత్సరంలోపు బాల బాలికలకు ప్రత్యేక విభాగాలలో.**

**శ్రీ సత్య సాయి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు**

**రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ఆంధ్ర చెస్ అసోసియేషన్ నిర్వహించబోయే రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక కోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 24 వ తేదీ , శుక్రవారం ఉదయం 9 గంటల కు నూనెపల్లె మెయిన్ రోడ్డు నందుగల శ్రీ సత్యసాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో నంద్యాల జిల్లా స్థాయి 13 సంవత్సరముల లోపు బాల బాలికలకు వేరు వేరు విభాగాలలో చెస్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు, ఆంధ్ర చెస్ అసోసియేషన్ వైస్ చైర్మన్ డాక్టర్.రవికృష్ణ,కార్యదర్శి రామసుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23 వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు ఏపీ చెస్ వెబ్ సైట్ లో ఎంట్రీలు నమోదు చేసుకోవాలని,నంద్యాల జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు మే నెలలో మార్కాపురంలో జరగబోవు రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలలో పాల్గొంటారని తెలిపారు. చెస్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎన్.ఆర్.జి. చెస్ అకాడమీ గౌరవ అధ్యక్షులు రాజేష్, పర్యవేక్షకులు శ్రీ సత్య సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ మరియు సెక్రెటరీ బి.రామిరెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ బి. మణికంఠ రెడ్డి లు పాల్గొంటారు. ఇతర వివరాలకు సంప్రదించవలసిన నెంబర్ 9010451585.

## ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు

**హైదరాబాద్, ఏప్రిల్ 21 :**



రీయింబర్స్‌మెంట్ చేయని రేవంత్ సర్కార్ ‘మీరు కడుపునిండా తినండి. బిల్లు నేనే కడతా.. అన్నాడట ఒకాయన. నాకు ఆకలిగా లేదంటే. లేదు.. లేదు మొహమాట పడొద్దు. పుష్టిగా తినండి అన్నాడట. తీరా తిన్నాక.. ఇప్పుడు నా దగ్గర డబ్బుల్లేవు. మీ బిల్లు మీరే కట్టుకోండి అని అనేశాడట’. రీయింబర్స్‌మెంట్ చేయని రేవంత్ సర్కార్ పేరుకుపోయిన వేల కోట్ల బకాయిలు. ఫీజులు చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి. సర్టిఫికెట్లు ఇవ్వని కాలేజీ యాజమాన్యాలు. అప్పులు చేసి చెల్లిస్తున్న తల్లిదండ్రులు ‘మీరు కడుపునిండా తినండి. బిల్లు నేనే కడతా.. అన్నాడట ఒకాయన. నాకు ఆకలిగా లేదంటే. లేదు.. లేదు మొహమాట పడొద్దు. పుష్టిగా తినండి అన్నాడట. తీరా తిన్నాక.. ఇప్పుడు నా దగ్గర డబ్బుల్లేవు. మీ బిల్లు మీరే కట్టుకోండి అని అనేశాడట’.

## ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం పి అర్టియూ మహా ధర్నా














**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 21 (పల్లె వెలుగు ):**

ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్, ఆంధ్ర ప్రదేశ్ సంఘం పిలుపు మేరకు నంద్యాల జిల్లా కలెక్టరేట్ వద్ద మంగళవారం పిఅర్టియూ నంద్యాల జిల్లా అధ్యక్షుడు ఎన్.వి. భాస్కర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్ బాష, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వై రాంపక్కి రెడ్డి ల అధ్యర్యంలో మహా ధర్నాను చేపట్టారు.వెయ్యి మంది ఉపాధ్యాయులు పాల్గొన్న ఈ ధర్నాను ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్ రూపొందించి అమలు చేయాలని డిమాండ్ చేశారు.అధికారంలో వచ్చాక ఉద్యోగ , ఉపాధ్యాయులకు మెరుగైన పిఅర్సి, ఐఆర్, పెండింగ్ డిఎ లు వంటి అంశాలపై హామీ ఇచ్చిన ఇంత వరకు నెరవేర్చకపోవడం శోచనీయం అని వెంటేనే పిఅర్సి కమిషన్ ఏర్పాటు చేసి, 30% ఐఆర్ చెల్లిస్తూ పెండింగ్ డిఎ లు విడుదల చేయాలని కోరారు. పిఅర్టియూ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్ బాష మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన పాలకుల నిర్లక్ష్యం ఉద్యోగ, ఉపాధ్యాయుల పై అలాగే కొనసాగుతుందని, దీనిని అడ్డుకుంటామని, సిపిఎస్ రద్దు చేయాలని, 2003 డిఎస్సి వారికి పాత పెన్షన్ వర్తింపు చేయాలి, మెమో 57 అమలు పరచాలని, 2022 నుంచి పెండింగ్ లో వున్న సరెండర్ లీవ్ చెల్లించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులకు వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వై రాంపక్కి రెడ్డి మాట్లాడుతూ అనేక ఆశలతో ఉపాధ్యాయులు కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, 2 సంవత్సరాలైన మన ప్రధాన డిమాండ్లను పెండింగ్ లో పెట్టడం నిర్లక్ష్య ధోరణికి నిదర్శనంగా ఉందని, ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు అన్ని చెల్లించాలని, రిటైర్ అవుతున్న ఉపాధ్యాయులకు వారి పదవీ విరమణ రోజే వారి చెందాల్సిన ప్రయోజనాలు చెల్లించాలని, ఏమ్టిఎస్ ఉపాధ్యాయులైన డిఎస్సి 1998,2008 వారిని రెగ్యులర్ చేయాలి , వారికి 12నెలల జీతం చెల్లించాలి అని కోరారు.అలాగే ఎయిడెడ్, మున్సిపల్, మోడల్ స్కూల్, గిరిజన సంక్షేమ, కేజీబీవీ ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి అని కోరారు.చాలా పెద్ద ఎత్తున ఎండ వేడి లెక్క చేయకుండా ఉపాధ్యాయులు నిరసన గళం ఎత్తారని, ఇకనైనా ప్రభుత్వం స్పందించకుంటే ఏప్రిల్ 25 తేదీన చలో విజయవాడ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ కి ఉపాధ్యాయ సమస్యలపై వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో పిఅర్టియూ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎస్ భార్గవ రామయ్య,రాష్ట్ర నాయకులు కె కృష్ణారావు, గోపాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, విజయ్ రావు, ఇబ్రహీం, రాంపుల్ల రెడ్డి, మధుసూదన్, వై.వి.రమణయ్య, పి నూర్ మొహమ్మద్, హుస్సేన్ సాహెబ్, హనుమంతు, రవీంద్ర రెడ్డి, జాకీర్ కె శ్రీనివాసులు , ఎస్ ఎమ్ బాషా, జేసీ నరసింహులు, సుమియన్, జగదీశ్ బాబు, సుధాకర్ రెడ్డి జిల్లా నాయకులు, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులుమహిళా ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# "పాత్రికేయుల ముసుగులో ప్రైవేటు వ్యక్తుల హల్ చల్ "









**పల్లె వెలుగు నంద్యాల జిల్లా క్రైమ్**

పాత్రికేయుల ముసుగులో కొందరు ప్రైవేటు వ్యక్తులు నంద్యాల జిల్లాలో హల్ చల్ చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులతో పాటు నాలుగు చక్రాల వాహనదారులు తమ వాహనాలకు పాత్రికేయులన్న స్టిక్కర్లను అంటించుకుని తాము పాత్రికేయుల మంటూ దర్జాగా తిరుగుతూ ఉన్నారు. పత్రికలలో ఎలాంటి అర్హత లేనప్పటికీ రిపోర్టర్లుగా చలామణి అవుతూ దర్జాగా తిరుగుతూ డాంబికాన్ని ప్రదర్శించుకుంటున్నారు. వాహనాలపై ఎవరు పడితే వారు పాత్రికేయ స్టికర్లను అంటించుకోరాదని పోలీస్ శాఖకు చెందిన అధికారులు స్పష్టంగా పదేపదే చెబుతూ ఉన్నప్పటికీ, ప్రైవేటు వ్యక్తులు పోలీసులకు దొరికినప్పటికీ దొంగ అన్నట్లు తమకేమీ పట్టనట్లుగా వాహనాలపై స్టిక్కర్లు అంటించుకుని చక్కర్లు కొడుతూ ఉన్న విషయం నంద్యాల జిల్లాలో చర్చనీయాంశంగా మారుతూ ఉంది. ఇలాంటి విషయంపై పోలీసు యంత్రాంగం కఠినంగా చర్యలు తీసుకోవాలని పాత్రికేయ సంఘాలు కోరుకుంటున్నాయి. ఈ విషయంపై పోలీస్ శాఖ ప్రత్యేకంగా నిఘా వేయాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు. ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలపై స్టిక్కర్లు అంటించుకొని పాత్రికేయులమని చలామణి అవుతున్న వ్యక్తుల పట్ల పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పాత్రికేయ ముసుగులో ప్రైవేట్ వ్యక్తులు హల్ చల్ చేస్తున్న దానిపై పోలీసులు స్పందించి చర్యలు తీసుకుంటారా? లేదా? వేచి చూద్దాం అంటున్నారు జిల్లా ప్రజలు.

# ఎరువుల నియంత్రణపై కలెక్టర్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ సమావేశం






**యూరియా దుర్వినియోగంపై కట్టుదిట్టమైన చర్యలకు ఆదేశాలు.**

**నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచన.**

**ఎరువుల అక్రమ రవాణాపై కఠిన చర్యలు: ఎస్పీ హెచ్చరిక.**

**కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన శిక్షలు తప్పవు.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

వ్యవసాయేతర పరిశ్రమల అవసరాల కోసం యూరియాను వినియోగించినట్లయితే, సంబంధిత వారిపై కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఎరువుల టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, నంద్యాల సబ్‌డివిజన్ ఏఎస్పీ ఎం. జావళి ఆల్ఫోన్స్, వ్యవసాయ శాఖ జేడీ వెంకటేశ్వర్లు, సంబంధిత వ్యవసాయ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు సరఫరా చేయాల్సిన యూరియా వంటి ఎరువులు పరిశ్రమల (ఇండస్ట్రీస్) వైపు మళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యూరియాను అవసరమైన మోతాదులోనే వినియోగించేలా రైతులను అవగాహన కల్పించడంతో పాటు, యూరియా ప్రత్యామ్నాయంగా నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలని అధికారులను సూచించారు. అలాగే గ్రామ, మండల, డివిజన్ మరియు జిల్లా స్థాయిలలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి, ఎరువుల సరఫరా మరియు వినియోగంపై నిరంతరం నిఘా ఉంచాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఇతర జిల్లాలకు ఎరువుల అక్రమ రవాణా జరగకుండా టాస్క్ ఫోర్స్ బృందాలు కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. , వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువుల అక్రమ రవాణా (స్మగ్లింగ్) వంటి చర్యలకు పాల్పడిన వారిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. టాస్క్ ఫోర్స్ బృందాలు నిరంతరం ఎరువుల దుకాణాలపై తనిఖీలు నిర్వహిస్తూ, సరఫరా వ్యవస్థను పర్యవేక్షిస్తాయని ఆయన వెల్లడించారు. ఈ విషయమై సంబంధిత పోలీసు అధికారులకు కూడా కఠిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ టాస్క్ ఫోర్స్ కమిటీలో సివిల్ సప్లైస్ డీఎం, జిల్లా రెవెన్యూ అధికారి, ఇండస్ట్రీస్ డీఎం తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమిష్టి కృషి అవసరం

**నాటు సారా తయారీపై కట్టుదిట్టమైన చర్యలు తప్పనిసరి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



నంద్యాల జిల్లాను పూర్తిగా డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్‌తో కలిసి మత్తు పదార్థాల నియంత్రణపై నిర్వహించిన ఎన్‌కోర్డ్ ( ఎన్ సి ఓ ఆర్ డి) జిల్లాస్థాయి కమిటీ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా నాటు సారా తయారీ జరుగుతున్న మారుమూల గ్రామాలు, చెంచు తాండాలను గుర్తించి, ఆ కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపి పూర్తిగా నిర్మూలించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు సూచించారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా పాఠశాలలు, కళాశాలల స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆమె తెలిపారు. తల్లిదండ్రులు చిన్నతనం నుంచే పిల్లల్లో మంచి అలవాట్లు, విలువలను పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్‌లో అనుతీర్ణులైన విద్యార్థులు చెడు అలవాట్లకు గురయ్యే అవకాశాలు ఉన్న నేపథ్యంలో, వారికి ప్రత్యేక శిక్షణ అందించి సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై ఎక్సైజ్, పోలీస్, విద్యాశాఖల సమన్వయంతో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యాసంస్థల యాజమాన్య కమిటీలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ యువతను రక్షించేందుకు కృషి చేయాలని సూచించారు. అలాగే నాటు సారా తయారీ జరుగుతున్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించి, ఆ కుటుంబాలను అక్రమ కార్యకలాపాల నుంచి దూరం చేయాలని తెలిపారు. ముఖ్యంగా నందికొట్కూరు మండలంలోని షికారు కాలనీ వాసులకు ఉపాధి అవకాశాలు కల్పించి అక్రమ మద్యం తయారీని పూర్తిగా నివారించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ, ఇతర ప్రాంతాల నుంచి అక్రమంగా దిగుమతి అవుతున్న గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్థాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక డ్రైవ్‌లు చేపడుతోందని తెలిపారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ మత్తు పదార్థాల విక్రయాలపై దాడులు కొనసాగిస్తున్నామని చెప్పారు. మత్తు పదార్థాలు లభ్యమవుతున్న ప్రదేశాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని, విద్యాసంస్థల్లో విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై సమగ్ర అవగాహన కల్పించాలని కళాశాల యాజమాన్యాలకు సూచించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్, పోలీస్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, డీఈవో, ఐసీడీఎస్, బీసీ, ఎస్సీ వెల్ఫేర్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్ చేసిన ఇద్దరిలో ఒకరి అరెస్ట్, పల్సర్ మోటార్ సైకిల్ స్వాధీనం

**పల్లెవెలుగు కర్నూలు క్రైమ్.**





ఏప్రిల్ తొమ్మిదో తారీఖు రాత్రి 8 గంటలకు గుత్తి పెట్రోల్ బంక్ సమీపంలోని సాయినాథ్ నగర్ లో ఫోన్ మాట్లాడుకుంటూ ఇంటి బయట నడుస్తున్నటువంటి ఒక వివాహిత మెడలో నుంచి హెల్మెట్లు ధరించి జెర్కిన్ లు ధరించి ఒక నల్లటి మోటార్ సైకిల్ పై వచ్చిన ఇద్దరు మగ వ్యక్తులు సదరు వివా హిత మెడలో నుంచి బంగారు గొలుసు లాక్కొని హైవే వైపు వెళ్లి నట్లుగా వచ్చిన ఫిర్యాదు పై క్రైం నెంబర్ 88/2026 గా కేసు నమో దు పరుచుకొనగా అదే రోజు సు మారు 10 గంటల సమయంలో సంతోష్ నగర్ లోని నాగమణి అనే వృద్ధురాలు ఇంటి బయట కూర్చు ని ఉండగా హెల్మెట్ లు ధరించిన టువంటి ఇద్దరు మగ వ్యక్తులు ఆమెను సమీపించినట్టు అందులో ఒక వ్యక్తి ఆమెను పట్టుకొని కత్తి చూపించి బంగారు గొలుసు లాక్కొ ని పారిపోతున్న సమయంలోఆమె గట్టిగా కేకలు వేయగా తన బంధు వులు అయినటువంటి కొడుకు మరియు మనవడు వెంటనే బయటకు వచ్చి గట్టిగా కేకలు వేగా అది గమనించిన ఆ ఇద్దరు దొంగ లు వారి మోటార్ సైకిల్ లో ఎక్కి హైవే వైపుగా వెళుతూ ఉండగా అందులో నాగమణి యొక్క మన వడు వారిని సమీపించి పట్టుకో డానికి ప్రయత్నించిగా మోటార్ సైకిల్ అదుపు తప్పడంతో ఇద్దరు కొద్దీ దూరం వెళ్లి మోటార్ సైకిల్ నుండి కింద కి దూకి అక్కడి నుండి తలో దిక్కు పారిపోవడం జరిగింది. సమాచారం అందుకున్న పోలీస్ లు సంఘటన స్థలాన్ని పరిశీలించి, సంఘటనా స్థలం లో దొరికిన మో టార్ సైకిల్, ఒక చిన్న కీ పాడ్ ఫోన్, మరియు వారి బ్యాగ్ లను స్వాదీనం చేసుకొని, సదరు ఘట నపై కేసు నమోదు పరచి, శ్రీయూ త కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ వారి పర్యవేక్షణలో ధర్యాప్తు ప్రారంభించి, టెక్నికల్ ఆధారాల సహాయంతో దొంగలు ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రము లోని షాంలి జిల్లా కి చెందిన భవారియా గాంగ్ లోని మానవ్ మరియు హరి ప్రకాష్ లు గా గుర్తించి అందులో ఒకరైన మానవ్ ని ఈరోజున బా లాజీ నగర్ నందు అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి దొంగలించు కున్న చైన్ లలోని ఒక 2 గ్రాముల బంగారు గొలుసు ముక్కను సీజ్ చేసి రిమాండ్ కి పంపడం జరి గింది అయితే ఈ నెల 7 వ తారీఖు న వీరు ఇద్దరు కలిసి బెంగుళూరు వచ్చి, అటు నుండి అనంతపురం వచ్చి కొవ్వూరు నగర్ లో ఏపీ39 జీ 2653 అను నెంబర్ కల్గిన పల్సర్ మోటార్ సైకిల్ ను దొంగ లించుకొని కర్నూల్ నందు చైన్ స్నాచింగ్ కి పాల్పడినట్టుగా తెలు స్తోంది, మరో ముద్దాయి అయిన హరి ప్రకాష్ గురించి ప్రత్యేక బృం దాన్ని పంపించడం జరిగింది. వీరి పై బెంగుళూరు మరియు చుట్టూ పక్కల ప్రాంతాలలో 16 కి పైగా కేసులు గలవు. అదే విధంగా హ ర్యానా, ఢిల్లీ, ఉత్తర్ ప్రదేశ్ లలో కూడా 15 కి పైగా దొంగతనం కేసు లు గలవు ప్రత్యేక పోలీసు బృం దంగా ఏర్పడి విక్రమ్ సింహ చంద్ర శేఖర్ రెడ్డి గోపి రాజ మురళి సుబ్బారాయుడులు కలిసి ఈ కేసు ను చేధించారు.

# పిడుగు పడి కొబ్బరి చెట్టు దగ్ధం

**హోళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 21**



మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలో మంగళవారం రాత్రి ఆకస్మికంగా కురిసిన వర్షం భయాందోళనకు గురి చేసింది. ఉరుములు, మెరుపులతో కూడిన ఈ వర్షం సమయంలో పలుచోట్ల పిడుగులు పడ్డాయి. గ్రామంలోని వడ్డే కాలనీలో నివసిస్తున్న వడ్డే చిన్న హనుమంతు ఇంటి వద్ద ఉన్న కొబ్బరి చెట్టుపై పిడుగు పడటంతో అది పూర్తిగా దగ్ధమైంది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు.అయితే ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఉపశమనం కలిగించింది. పిడుగుల వల్ల కలిగే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి





**కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ వద్ద కుటుంబ సభ్యులకు భరోసా - మృతుని కుటుంబానికి ప్రభుత్వ సాయం అందేలా చూస్తామని హామీ**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కల్లూరు మండలం పెద్దటెకూరు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే ఆమె హుటాహుటిన కర్నూలు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు చేరుకొని, బాధితులను పరామర్శించారు. ఘటన వివరాలు: పెద్దటెకూరు వద్ద లారీ, బైక్ బలంగా ఢీకొన్న ప్రమాదంలో ఉలిందకొండ గ్రామానికి చెందిన చాకలి సురేష్ (32) ఘటనా స్థలంలోనే మృతి చెందగా, గోకులపాడు గ్రామానికి చెందిన మద్దిలేటి (45) తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం మద్దిలేటి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కుటుంబ సభ్యులకు ఓదార్పు: ఆసుపత్రి మార్చురీ వద్ద ఉన్న సురేష్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కలిసి, వారిని ఓదార్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ: మృతుడి కుటుంబానికి ప్రభుత్వం నుండి రావలసిన నష్టపరిహారం త్వరితగతిన అందేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తీవ్రంగా గాయపడిన మద్దిలేటికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, నిరంతరం పర్యవేక్షించాలని అక్కడి వైద్యులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు పార్టీ పరంగా, వ్యక్తిగతంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు బాధిత గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎక్కడ గొంగళి అక్కడే..ఆందోళనల పోరుమామిళ్ల ప్రజలు

**ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ గంగన్న, ఫణి రావు, ప్రవీణ్ ఆవేద**

**పోరుమామిళ్ల ఏప్రిల్ 21 ( పల్లె వెలుగు)**



వైయస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలో “ఎక్కడ గొంగళి అక్కడే ఆందోళన” అన్నట్టుగా ప్రజలు రోజురోజుకూ నరకయాతన అనుభవిస్తున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా అంబేద్కర్ సర్కిల్ నుండి వేణుగోపాల స్వామి ఆలయం వరకు కొనసాగుతున్న రోడ్డు పనులు ఇప్పటికీ పూర్తి కాలేదు. కాంట్రాక్టర్ నిర్లక్ష్య వైఖరి, ఆర్&బీ అధికారుల సోమరితనం కారణంగా పనులు నత్తనడకన సాగుతుండగా, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎక్కడ పడితే అక్కడ కాలువలు త్రవ్వడం, డివైడర్లు సరిగా లేకపోవడం వల్ల రోడ్డు మీద ప్రయాణం కష్టంగా మారింది. డ్రైనేజీ కాలువల్లో మురికి నీరు పేరుకుపోవడం, షాపు యజమానులు చెత్త పారవేయడం వల్ల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. వ్యాపారస్తులు దుర్వాసనతో పాటు వ్యాపార నష్టాలు చవిచూస్తున్నారు. డివైడర్లు చెత్తతో నిండిపోయి ఉండగా, గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాలు అడ్డంగా ఉండడం వల్ల ప్రమాదాల భయం నెలకొంది. దుమ్ము, ధూళి కారణంగా ప్రజలు బాధపడుతున్నారు. వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు మరింత ఆందోళన చెందుతున్నారు. అసంపూర్తి రోడ్డు, నాణ్యత లేని డ్రైనేజీ పనుల కారణంగా మురికి నీరు త్రాగునీటితో కలుషితమయ్యే ప్రమాదం ఉందని, అంటు రోగాలు వ్యాపించే అవకాశముందని భయపడుతున్నారు. రాజకీయ నాయకులు ఓట్ల కోసం మాత్రమే వస్తున్నారని, ప్రజల సమస్యలపై దృష్టి పెట్టడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఈ పరిస్థితులపై ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ చీఫ్ గంగన్న, సెక్రటరీ ఫణిరావు, ఆఫీస్ సెక్రటరీ ప్రవీణ్, పూజిత తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాథమిక హక్కులు అయిన ఆరోగ్యం, భద్రత, శుభ్రమైన వాతావరణం దెబ్బతింటున్నాయని, ఇది మానవ హక్కుల ఉల్లంఘనగా మారిందని వారు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే చొరవ తీసుకొని అత్యవసర పరిస్థితిగా భావించి పోరుమామిళ్ల నడిబొడ్డున ఉన్న ఈ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రజల జీవన నాణ్యతను కాపాడేందుకు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని పోరుమామిళ్ల ప్రజలు కోరుతున్నారు.

# ఖాకీ ‘దౌర్జన్యం‘.. క్రిస్టియన్ స్థలం కబ్జా




**సీఐ శ్రీధర్‌పై కర్నూలు డయాసిస్ ఫాదర్ల తీవ్ర ఆగ్రహం**

**జేసీబీలతో గోడల కూల్చివేత.. అడ్డొస్తే బెదిరింపులు?**

**న్యాయం చేయకుంటే రాష్ట్రవ్యాప్త ఆందోళన తప్పదు: ఫాదర్ ప్రతాప్ రెడ్డి హెచ్చరిక**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

శాంతిభద్రతలను కాపాడాల్సిన రక్షకభటుడే భక్షకుడిగా మారాడా? అధికారాన్ని అడ్డం పెట్టుకొని అల్పసంఖ్యాక వర్గాల ఆస్తులపై కన్నేశారా? అంటే అవుననే సమాధానం ఇస్తున్నారు కర్నూలు డయాసిస్ ప్రతినిధులు. కర్నూలు డయాసిస్ సాంఘిక సేవా సంస్థకు చెందిన విలువైన స్థలాన్ని ఒక పోలీస్ అధికారి దౌర్జన్యంగా కబ్జా చేయడమే కాకుండా, అడ్డువచ్చిన వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్న తీరు ఇప్పుడు నగరంలో కలకలం రేపుతోంది. అర్ధరాత్రి జేసీబీలతో విధ్వంసం.. కర్నూలు డయాసిస్‌కు చెందిన సుమారు 40 సెంట్ల స్థలాన్ని టూ టౌన్ సీఐ శ్రీధర్, ఆయన బంధువులు కలిసి ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని డయాసిస్ సీనియర్ ఫాదర్ ప్రతాప్ రెడ్డి ఆరోపించారు. ఎటువంటి ముందస్తు నోటీసులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా జేసీబీలతో ప్రహరీ గోడను కూల్చివేసి భూమిని చదును చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. పేదలకు సేవ చేసే సంస్థ ఆస్తులను కబ్జా చేయడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. చర్యలు తీసుకోకపోతే పోరాటం ఉధృతం! ఈ భూ ఆక్రమణ పర్వంపై పోలీస్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని బాధితులు డిమాండ్ చేశారు. “చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారి చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే సామాన్యుల పరిస్థితి ఏమిటి?“ అని ఫాదర్లు ప్రశ్నించారు. సదరు సిఐపై క్రమశిక్షణ చర్యలు తీసుకోని పక్షంలో, క్రిస్టియన్ సంఘాలను ఏకం చేసి దశలవారీగా రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అండగా నిలిచిన ఫాదర్లు: ఈ ఆందోళన కార్యక్రమంలో ఫాదర్లు డేవిడ్ అర్లప్ప, చిన్నప్పరెడ్డి, తోట జోసఫ్ తదితరులు పాల్గొని తమ నిరసన తెలిపారు. బాధితులకు న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గేదే లేదని వారు స్పష్టం చేశారు. ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉండి భూకబ్జాలకు పాల్పడటం పోలీస్ శాఖకే తలవంపులని వారు ఘాటుగా విమర్శించారు.

# నూతన తహాశీల్దార్ కు జర్నలిస్ట్ లు సన్మానం



**నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 21**

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహాశీల్దార్ అబ్దుల్ వాహబ్ కు శుభాకాంక్షలు తెలుపుతూ స్థానిక పాత్రికేయులు సోమన్న,ఉపేంద్ర రెడ్డి,నరసింహారెడ్డి, అరవింద్,ఎర్రన్న,రాజు,ఈరన్న, రుక్మాన్ లు పుష్పగుచ్చం,శాలువతో సన్మానించడం జరిగింది.అలాగే రెవిన్యూ ఇన్స్పెక్టర్ రవీంద్ర రెడ్డి ని సన్మానించారు.ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటు రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# జలాశయాన్ని పరిశీలించిన కేఆర్ఎంబీ



**పల్లె వెలుగు ఏప్రిల్ 21**

శ్రీశైలం జలాశయాన్ని మంగళవారం కేఆర్ఎంబీ బృందం పరిశీలించింది. జలాశయాన్ని పరిశీలించిన కేఆర్ఎంబీ శ్రీశైలం ఆనకట్టపై పర్యటించిన కృష్ణా బోర్డు చైర్మెన్, సభ్యులు(విద్యుదుత్పత్తికి వినియోగించిన నీటి నిల్వలపై ఆరా..కుడి, ఎడమ గట్టు జలవిద్యుత్ కేంద్రాల పరిశీలన ఇరు రాష్ట్రాల ఇరిగేషన్, జెన్కో అధికారులతో ప్రత్యేక సమావేశం. శ్రీశైలం, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం జలాశయాన్ని మంగళవారం కేఆర్ఎంబీ బృందం పరిశీలించింది. ఈ సంద ర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాల జల విద్యుత్ కేంద్రాల్లో ఏడా ది కాలం నుంచి ఉత్పత్తి చేసిన విద్యుత్, దానికి వినియోగించిన నీటి నిల్వల వివరాలను కేఆర్ఎంబీ బృందం పక్కాగా తెలుసుకున్నారు. కొంత కాలంగా నీటి నిల్వల వినియోగంపై ఇరు రాష్ట్రాల మధ్య రాజకీయ వాగ్వివాదం చోటుచేసుకున్న నేపథ్యం లో కృష్ణా బోర్డు బృందం సందర్శన గమనార్హం. మంగళవారం కేఆర్ఎంబీ చైర్మన్ సుబ్రాంగ్ షూ బిశ్వాస్, సభ్యులు జంగిడ్, రోప్స్, గ్యాలరీ, ప్లంజ్‌పూల్ వంటి కీలక అంశాలను పరిశీలించి అధికారులతో సమగ్ర నివేదికలు తీసుకున్నారు. అదే విధంగా ప్లంజ్‌పూల్ పనులు చేపట్టేందుకు వేస్తున్న అప్రోచ్ రోడ్డు పనులను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. వ్యూపాయింట్‌లో ఉన్న డ్యాం నమూనాను పరిశీలించి ఇరు అధికారులతో సమావేశం నిర్వహిం చారు. అనంతరం కుడి ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాలను సందర్శించి డిమాండ్‌కు తగినట్లుగా విద్యుదుత్పత్తి విధానాలు, నీటి వినియోగం, ఉత్పత్తి చేసిన యూనిట్లపై ఇరు రాష్ట్రాల జెన్కో అధికారులతో వివరాలు సేకరించుకున్నారు. ఎడమ గట్టు విద్యుతోత్పత్తి కేంద్రంలో పంప్ 2 మోడ్ పద్ధతితో నీటి దుర్వినియోగం చెందకుండా వాటర్ రీ యూజ్ విధానం అమలు ఎలా జరుగుతున్నదీ తెలుసుకున్నారు. అదే విధంగా కొద్ది మాసాల క్రితం కుప్పకూలిపోయిన ఎస్ఎల్‌బీసీ టన్నల్‌ను పరిశీ లించి అటునుంచి పోతిరెడ్డిపాడు, కర్నూలు ప్రాంతాలను సంద ర్శించనున్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

# రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి:ఎస్సై





మహానంది, పల్లె వెలుగు

రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని మహానంది ఎస్ ఐ ఎన్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం రాత్రి మహానంది మండలం గాజులపల్లె పరిధిలోని నంద్యాల- గిద్దలూరు జాతీయ రహదారి మెట్ట యందు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. హెల్మెట్, సరైన ధ్రువపత్రాలు లేని పలువురికి జరిమానాలు విధించారు. ఎస్ఐ మాట్లాడుతూ.. మద్యం సేవించి వానలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు.రోడ్డు నిబంధనలు పాటిస్తూ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లు ఆటోలు, నాలుగు చక్రాల వాహనాలను జాగ్రత్తగా నడపాలన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్లు ఉపయోగించరాదని, ఇతరులతో మాట్లాడరాదని సూచించారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. భద్రత గురించి ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరంఎంతైనా ఉందన్నారు. ఎవరికి వారు భద్రతా చర్యలు పాటిస్తే ప్రమాదాలు జరగవని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ తనిఖీల్లో మహానంది పోలీస్ సిబ్బంది, ఉసేని, జనార్ధన్, నారాయణస్వామి, నాగన్న, మల్లికార్జున, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం





వ్యవసాయ అధికారులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం.

ఆదోని (పల్లె వెలుగు):

ఈరోజు ఆదోని మండలంలో మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్స్, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్స్, మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి 2 రోజుల మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ శిక్షణలో ఎస్ టూ ఎస్ (స్పీడ్ టూ స్పీడ్), పిడిఎంఎస్(ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్), ఖరీఫ్ సీజన్ సిద్ధత మరియు ఎల్ నినో పరిస్థితులను ఎదుర్కొనే చర్యలపై సమగ్రంగా అవగాహన కల్పించబడింది. శిక్షణ మొదటి రోజున జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మాధురి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యత, ఎస్ టూ ఎస్ పద్ధతి, విత్తన శుద్ధి (బీజామృతం), జీవామృతం వినియోగం గురించి వివరించారు,అదేవిధంగా ఆదోని సహాయ వ్యవసాయ సంచాలకులు బి. బాలవర్ధి రాజు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన పంట ప్రణాళిక, మిశ్రమ మరియు అంతర పంటల పద్ధతులపై వివరంగా చర్చించారు. అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి బి.వి.జి.సుధాకర్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావాల కారణంగా తక్కువ వర్షపాతం పరిస్థితుల్లో రైతులు అనుసరించవలసిన పద్ధతులు, మల్చింగ్, నీటి సంరక్షణ చర్యలు చేపట్టి రైతులు తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందే విధంగా ప్రకృతి వ్యవసాయం పద్ధతులను విస్తృతంగా అమలు చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రకృతి వ్యవసాయ డివిజన్ ఇంచార్జ్ జగదీష్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి సిబ్బంది మరింత సిద్ధంగా ఉండి, గ్రామ స్థాయిలో రైతులకు సాంకేతిక మార్గదర్శకత్వం అందించగలరని తెలిపారు. పీఎండిఎస్ మరియు ఎస్ టు ఎస్ (స్ట్రీట్ టు స్పీడ్)పద్ధతుల అమలు పెంపుతో పాటు వాతావరణ మార్పులకు తట్టుకునే వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని అధికారులు పేర్కొన్నారు. అదేవిధంగా ఆదోని ఉద్యాన శాఖ అధికారి రఘువరన్ మాట్లాడుతూ ఉద్యాన శాఖకు సంబంధించిన పంటలలో అవలంబించవలసిన ప్రకృతి వ్యవసాయ పద్ధతుల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ.లు, ఎం.పీ.ఈ.వో.లు, గ్రామ వ్యవసాయ సహాయకులు, మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఆస్తి పన్ను రాయితీలకు విశేష స్పందన



నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

ఆస్తి పన్ను చెల్లింపులపై ప్రభుత్వం కల్పించిన రాయితీలకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తున్నట్లు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యంగా బకాయిలపై 50 శాతం వడ్డీ రాయితీ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్నులను ఏక మొత్తంలో చెల్లించేవారికి 5 శాతం రాయితీ లభించడం వల్ల పన్ను చెల్లింపుల్లో గణనీయమైన పెరుగుదల కనిపిస్తున్నదని వివరించారు. ఇప్పటివరకు ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సుమారు రూ.13 కోట్ల వరకు వసూళ్లు నమోదైనట్లు తెలిపారు. నగర అభివృద్ధికి ఆస్తి పన్నులు కీలకమని, ప్రభుత్వం అందిస్తున్న ఈ రాయితీలను ప్రజలు పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. ప్రతి పన్ను చెల్లింపుదారు ముందుకు వచ్చి తమ బకాయిలను ఈ నెల 30 లోపు చెల్లించడం ద్వారా నగర అభివృద్ధికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పన్నులు చెల్లించడానికి నగరపాలక కార్యాలయానికే రావాల్సిన అవసరం లేదని, సమీపంలోని ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో సైతం చెల్లించవచ్చని అదనపు కమిషనర్ సూచించారు. ఎక్కడెక్కడ చెల్లించవచ్చంటే.. నగరపాలక సంస్థ నూతన, పాత కార్యాలయాలతో పాటు దండిగేరి, పెద్దపడఖాప 20,21వ సచివాలయాలు, బి.క్యాంపు, అరోరా నగర్ 56,57వ సచివాలయాలు, గురు రాఘవేంద్ర నగర్, రాజీవ్ గృహకల్ప 92,93వ సచివాలయాలు, కల్లూరు వార్డు కార్యాలయం 84,85వ సచివాలయాలు, లక్ష్మీనగర్, జెఎన్ఆర్ నగర్ 61,62వ సచివాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు పనిచేస్తాయి. సెలవు దినాలతో సహా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు చెల్లించే అవకాశం ఉంది.

# సురక్షిత తాగునీరు సరఫరా చేయండి



కలెక్టర్ డా.ఏ. సిరి

పల్లె వెలుగు ఏప్రిల్ 21

ప్రజలకు సురక్షిత మైన తాగునీటిని సరఫరా చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారు లకు కలెక్టర్ డా. సిరి ఆదేశించారు. కొత్తపల్లి తాగునీటి పథకం వద్ద ఫిల్టర్లను పరిశీలిస్తున్న కలెక్టర్ (పజలకు సురక్షిత మైన తాగునీటిని సరఫరా చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారు లకు కలెక్టర్ డా. సిరి ఆదేశించారు. మంగళవారం మండలంలోని కొత_పల్లి తాగునీటి పథకాన్ని ఆమె తనిఖీ చేశారు. పందికోన రిజర్వాయర్ నుంచి నీటిని తాగునీటిగా ఫిల్టర్‌చేసే మైక్రోఫిల్టర్ హౌస్, క్లోరినేషన్ కేంద్రంలో తాగునీటి శుద్ధిపక్రియ, నీటినాణ్యత పరీక్షల నిర్వహణను కలెక్టర్ పరిశీలించారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను అడిగి తెలు సుకున్నారు. ఆమె మాట్లాడుతూ వేసవిలో తాగునీటి ఎద్దడి రాకండి చర్యలు చేపడుతున్నామన్నారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 33 సమగ్ర మంచినీటిపథకాలు (సీపీడబ్ల్యూ), 800 రక్షిత మంచినీటి పథకాలు(పీడబ్ల్యూఎస్), 1,200 వినీ పీడబ్ల్యూఎస్ మంచినీటి పథకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. 300 బోర్లద్వారా నడిచే నీటిపథకాలు, 1000 చేతిపంపులు ఉన్నాయని అన్నారు. ఎస్‌డీఎస్ పథకం కింద 53పనులు మంజూరయ్యా యని, త్వరలో ఆపనులు ప్రారంభిస్తామన్నారు. పట్టణం లోని మార్కెట్ వద్ద ఓహెచ్‌ఎస్ఆర్ ట్యాంకును కలెక్టర్ పరిశీలిం చారు. ఆర్‌డబ్ల్యూఎస్ఈ మనోహర్, ఆర్డీవో మధుసూదన్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డిఈ శేషాద్రి, ఆర్ఐ శ్రీనివాసులు, ఎంపిడీవో కవిత, డిప్యూటి ఎంపిడివో నరసింహులు ఉన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

పల్లె వెలుగు ఏప్రిల్ 21



ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని పీఆర్‌టీయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వి.కరుణానిధి మూర్తి, జిల్లా అధ్యక్షుడు ఎన్‌వీ కృష్ణారెడ్డి, ధనుంజయ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని పీఆర్‌టీయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వి.కరుణానిధి మూర్తి, జిల్లా అధ్యక్షుడు ఎన్‌వీ కృష్ణారెడ్డి, ధనుంజయ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పీఆర్‌టీయూ ఆధ్వ ర్యంలో కలెక్టరేట్ ఎదుట ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించారు. సర్వీసు, ఆర్థిక అంశాలు ఉపాధ్యాయులకు రూపొందించా లన్నారు. ప్రతి ఉన్నత పాఠశాల, ఆదర్శ ప్రైమరీలకు డేటా ఎంట్రీ ఆపరే టర్లను నియమించాలన్నారు. ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయుల స మస్యలు పరిష్కరించాలని, కేజీబీవీ, గురుకుల, మోడల్ స్కూల్ ఉపాధ్యా యులకు ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఉండే అన్నీ జీవోలను వర్తింపజేయాలని కోరారు. పీఆర్‌టీయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటు రవికు మార్, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంటు కేవీ రమణయ్య, రామకృష్ణ, పీఆర్‌టీయూ ఉపాధ్యా య సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఆయిల్ పాంకు ఆదరణ కరువు

వనపర్తి, ఏప్రిల్ 21 : పల్లె వెలుగు



మొద ట్లో ఆయిల్ పాం సాగుబడులకు ఉత్సాహం కనబర్చిన రైతులు ప్రస్తుతం నిరాధారణకు గురువుతున్నారు. ఏడాదిలోపు స్థానికంగా ఆయిల్‌పాం కర్మాగారం ఏర్పాటు చేయిస్తామని స్వయంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రకటించి శంకుస్థాపన చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. నీరుగారుతున్న లక్ష్యం కర్మాగారం ఏర్పాటు హుళక్కేనా. ఉలుకు పలుకులేని ఉద్యానవనశాఖ అవగాహన కల్పించడంలో ప్రభుత్వం విఫలం ఆరు వేల ఎకరాల్లో ఆయిల్ పాం తోటలు. అయోమయంలో రైతాంగం. మొదట్లో ఆయిల్ పాం సాగుబడులకు ఉత్సాహం కనబర్చిన రైతులు ప్రస్తుతం నిరాధారణకు గురువుతున్నారు. ఏడాదిలోపు స్థానికంగా ఆయిల్‌పాం కర్మాగారం ఏర్పాటు చేయిస్తామని స్వయంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రకటించి శంకుస్థాపన చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. వెరసి జిల్లాలోని ఆయిల్ పాం రైతుల్లో గందర గోళం నెలకొన్నది. వనపర్తి జిల్లాలో ఆయిల్ పాం సాగుబడికి రైతులు ఉత్సాహంగా ముందుకు వచ్చారు. గత రెండేళ్ల కిందటి వరకు ఆయిల్ పాం తోటలను విస్తారంగా సాగు చేశారు.

## ప్రభుత్వంతో చర్చలు విఫలం.. రేపటి నుంచి ఆర్టీసీ బస్సులు బంద్



పల్లె వెలుగు

తమ 32 ప్రధాన డిమాండ్లపై స్పష్టమైన హామీ లభించనందున కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ బుధవారం నుంచి రాష్ట్రవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చింది. టీజీ ఆర్టీసీ ఉద్యోగులతో ప్రభుత్వం జరిపిన చర్చలు విఫలమయ్యాయి. తమ 32 ప్రధాన డిమాండ్లపై స్పష్టమైన హామీ లభించనందున కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ బుధవారం నుంచి రాష్ట్రవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చింది. ఉదయం మొదటి డ్యూటీ నుంచే బస్సులు డిపోలకే పరిమితం అవుతాయని ఆర్టీసీ జేఏసీ చైర్మన్ చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ థామస్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వంతో జరిగిన చర్చల్లో కార్మిక నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు. సమ్మె నోటీసు ఇచ్చిన టీజీ ఆర్టీసీ ఉద్యోగులతో చర్చలు జరిపిన ప్రభుత్వం వారి డిమాండ్లకు మాత్రం ఆమోదం తెలపలేదు. సమ్మెకు వెళ్తే ప్రజాగ్రహం చవిచూడాల్సి వస్తుందనే భయంతో హుటాహుటిన ఒక ఉన్నత స్థాయి అధికారుల కమిటీని ఏర్పాటు చేసినప్పటికీ అది కేవలం 'కాలయాపన' చేసే చర్యేనని జేఏసీ నేతలు విమర్శించారు. సమస్యల పరిష్కారానికి కమిటీ 4 వారాల సమయం కోరింది. కానీ, జేఏసీ నాయకులు అంగీకరించలేదు. ప్రభుత్వంతో చర్చలు విఫలమైనందున పక్కా హామీ లభించే వరకు సమ్మె విరమించే ప్రసక్తే లేదని టీజీ ఆర్టీసీ జేఏసీ నేతలు స్పష్టం చేశారు. ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు. ఏప్రిల్ 22 బుధవారం ఉదయం నుంచి ఆర్టీసీ సమ్మె ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా బస్సులు నిలిచిపోనున్నాయి. ఫలితంగా ప్రతిరోజూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే దాదాపు లక్షల మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. ముఖ్యంగా హైదరాబాద్, వరంగల్ తో పాటు ప్రధాన నగరాల్లో సామాన్య ప్రజలు, విద్యార్థులు ప్రైవేట్ వాహనాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే.. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కార్మికులను సమ్మె విరమించాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని, అందుకే అధికారుల కమిటీని నియమించామని ఆయన తెలిపారు. ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. దాంతో, రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ డిపోల వద్ద పోలీసులు భారీగా మోహరించారు. మరికొన్ని గంటల్లో సమ్మె ప్రారంభం కానుండటంతో ఏం జరుగుతుందన్నది? అనేది ఉత్కంఠగా మారింది.

## ఘనంగా ఆది శంకరాచార్యుల, భగవత్ రామానుజా చార్యుల జయంతి

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 21: పల్లె వెలుగు



ఆది శంకరాచార్యుల జయంతి, భగవత్ రామానుజాచార్యుల జయంతి ఉత్సవాలను హనుమకొండ రాగన్న దర్వాజాలోని బ్రాహ్మణ భవనంలో ఘనంగా నిర్వహించారు. హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 21: ఆది శంకరాచార్యుల జయంతి, భగవత్ రామానుజాచార్యుల జయంతి ఉత్సవాలను హనుమకొండ రాగన్న దర్వాజాలోని బ్రాహ్మణ భవనంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం బ్రాహ్మణ వైష్ణవ సంఘాల ఆధ్వర్యంలో స్వామివార్ల జయంతి ఉత్సవాలను ఒకే వేదికపై జరిపారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సతీమణి నీలిమ జ్యోతి ప్రజ్వలన గావించి శంకర రామానుజ జయంతి వేడుకలను ప్రారంభించారు. ఆది శంకరాచార్యుల జయంతి, భగవత్ రామానుజాచార్యుల జయంతి ఉత్సవాల్లో.. చెరుకుపల్లి నరసింహచార్యులు, శ్రీమన్నారాయణచార్యులు శ్రీధరాచార్యులు, శ్రవణ కుమారాచార్యులు, ఇంకా 20 మంది వైష్ణవ పండితులు పాల్గొన్నారు. వీరితో పాటు పెండ్యాల సందీప్ శర్మ, లంక శివకుమార్, తనుగుల రత్నాకర్, తనుగుల అనిల్‌కుమార్, నిఖిల్, ఫణిశర్మ, గోవిందాద్రి దేవస్థానం ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాసు స్వామి, వైష్ణవ బృందం.. అదేవిధంగా బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర కన్వీనర్ వల్లూరి పవన్‌కుమార్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గంగు ఉపేందర్ శర్మ నేతృత్వంలో ఉభయ వేదాంత ఆచార్యులకు చోడ శోపచార పూజలు నిర్వర్తించారు. నీరాజన మంత్రపుష్పం అనంతరం 200 మంది బ్రాహ్మణ మహిళలకు వేద పండితులకు పట్టు వస్త్రాలు, చీరలు, కండువలు పంపిణీ చేశారు. బ్రాహ్మణ భవన్ నుండి చిన్న కోవెల వరకు వందలాది మంది మహిళలు భజనలతో స్వామివారి చిత్రపటాలతో శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. మండుఎండలను లెక్కచేయకుండా శ్రీ వైష్ణవులు బ్రాహ్మణులు శోభాయాత్రలో పాల్గొన్నారు. అనంతరం మహిళలందరికీ స్వామివారి ప్రసాద వితరణ చేశారు.

# కులమూ –మనం లెక్కించలేని అశక్తతా

పల్లె వెలుగు

